జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 186 | హైదరాబాద్, ఏప్రిల్ 25 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# 18ఏళ్లు నిండిన వారందరికీ వ్యాక్సిన్ ఫ్రీ:కేసీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా టీకా విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కరోనా టీకా ఉచితంగా ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ప్రజల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యం కాదు అని తేల్చిచెప్పారు. వ్యాక్సినేషన్ కోసం దాదాపు రూ. 2,500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. వ్యాక్సినేషన్ కోసం ఇప్పటికే అధికారులను ఆదేశించామని సీఎం తెలిపారు.

వయసుతో సంబంధం లేకుండా టీకా

స్వంతంగా రాష్ట్ర జనాభా, ఇతర రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి అనేక సెక్టార్లలో పనిచేస్తున్న జనాభా కలుపుకుని, తెలంగాణ రాష్ట్రంలో సుమారు నాలుగు కోట్లమంది దాకా ప్రజలు వున్నారని, వీరిలో ఇప్పటికే 35 లక్షల మందికి పైగా వ్యక్తులకు వాక్సినేషన్ (టీకా) ఇవ్వడం జరిగిందని, మిగతా అందరికీ వయసుతో సంబంధం లేకుండా, రాష్ట్రంలో వున్న ప్రతివారికీ వాక్సినేషన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ కె చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. ఇలా మొత్తం అందరికీ వాక్సినేషన్ ఇవ్వడానికి సుమారు రూ. 2,500 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందనీ, ప్రజల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యం కాదనీ, అందరికీ వాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందనీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దీనికి సంబంధించిన ఆదేశాలను ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, వైద్యశాఖ అధికారులకూ ఇవ్వడం జరిగింది. తదనుగుణంగా మొత్తం రాష్ట్రంలో వున్న అందరికీ వాక్సినేషన్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

టీకాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు

ఇప్పటికే భారత్ బయోటెక్ వాక్సినేషన్ తయారీ చేస్తున్నదని, రెడ్డీ ల్యాబ్స్ తో సహా మరికొన్ని సంస్థలు వాక్సినేషన్ తయారీకి ముందుకు వచ్చాయని, కాబట్టి వాక్సినేషన్ విషయంలో ఎలాంటి ఇబ్బంది వుండబోదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రెండు–మూడు రోజుల్లో తనకు అవసరమైన వైద్య పరీక్షలు జరిగి, పూర్తి స్వస్థత చేకూరిన తరువాత సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి వాక్సినేషన్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తానని ముఖ్యమంత్రి అన్నారు. వాక్సినేషన్ కార్యక్రమం పటిష్ఠంగా, విజయవంతంగా అమలు చేయడానికి జిల్లాలవారీగా ఇంచార్జులను నియమించడం కూడా జరుగుతుందని సీఎం కేసీఆర్ చెప్పారు.

టీకాలు, రెమిడెసివర్, ఆక్సిజన్ కొరత రానివ్వం

వాక్సినేషన్ కార్యక్రమంతో పాటు, రెమిడెసివర్ తదితర కరోనా సంబంధిత మందులకు, ఆక్సిజన్ కు ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు ఏ విధమైన భయంభ్రాంతులకు గురికావద్దని, కరోనా సోకినవారికి పడకల విషయంలోనూ, మందుల విషయంలోనూ ప్రభుత్వం చేయాల్సినదంతా చేస్తుందని, ప్రజలను కోవిడ్ బారి నుండి కాపాడడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, పెద్ద ఎత్తున సానిటేషన్ చేపట్టుతుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ప్రజలను అధైర్య పడవద్దని, ఏ మాత్రం నిర్లక్ష్యంగా వుండవద్దని సీఎం కోరారు.

స్వయం క్రమశిక్షణ పాటించాలి

పెద్ద ఎత్తున గుంపు–గుంపులుగా కూడవద్దని, ఊరేగింపులలో పాల్గొనవద్దని, అత్యవసరమైతేనే తప్ప బయట తిరగవద్దని, స్వయం క్రమశిక్షణ పాటించాలని ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల క్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం కరోనా మహమ్మారి విషయంలో చేయాల్సినదంతా పటిష్ఠంగా చేస్తుందని సీఎం కేసీఆర్ మరోమారు చెప్పారు.

## వ్యాక్సిన్లు, ఆక్సిజన్, సంబంధిత సామగ్రిపై కస్టమ్స్ డ్యూటీ మాఫీ




ఢిల్లీ,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: కొవిడ్ వ్యాక్సిన్లు, ఆక్సిజన్ దిగుమతిపై కస్టమ్స్ సుంకం, ఆరోగ్య సెస్‌ను మూడు నెలల కాలానికి తక్షణమే మాఫీ చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. దేశంలో కరోనా మహమ్మారి, ఆక్సిజన్ అందుబాటుపై శనివారం మధ్యాహ్నం ప్రధాని మోదీ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. దేశంలో ఆక్సిజన్ లభ్యతను పెంచేందుకు తీసుకున్న చర్యలను ప్రధాని ఈ సందర్భంగా సమీక్షించారు.


మెడికల్ ఆక్సిజన్, ఆక్సిజన్ ఉత్పత్తి పరికరాలు, క్రిటికల్ కేర్ యూనిట్లో రోగులకు ఉపయోగించే పరికరాల దిగుమతిపై సుంకాన్ని ఎత్తేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని వెల్లడించారు.

## సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు




హైదరాబాద్,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేసిన జస్టిస్ ఎన్వీ రమణకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. మీ విశేష అనుభవం దేశానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. మీ పదవీకాలం గొప్పగా సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీ రమణ శనివారం ఉదయం ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ ఎన్వీ రమణతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రమాణస్వీకారం చేయించారు. 48వ సీజేఐగా జస్టిస్ ఎన్వీ రమణ 2022, ఆగస్టు 26వ తేదీ వరకు ఈ పదవిలో కొనసాగనున్నారు. జస్టిస్ ఎస్ఏ బోబ్డే పదవీకాలం నిన్నటితో ముగిసిన విషయం విదితమే.కొవిడ్ దృష్ట్యా కొద్దిమంది అతిథుల సమక్షంలోనే జస్టిస్ ఎన్వీ రమణ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, కేబినెట్ సెక్రటేరియట్ అధికారులు, న్యాయ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో పాటు జస్టిస్ ఎన్వీ రమణ కుటుంబ సభ్యులు మాత్రమే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో పాటు అతిథులందరూ జస్టిస్ ఎన్వీ రమణకు శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్రం కీలక ప్రకటన.. రాష్ట్రాలకు ఉచితంగానే టీకా సరఫరా




న్యూఢిల్లీ, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వ్యాక్సిన్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అన్ని రాష్ట్రాలకు ఉచితంగానే వ్యాక్సిన్‌ను సరఫరా చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విషయాన్ని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ శనివారం ట్విట్టర్ ద్వారా తెలిపింది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేస్తూ కేంద్రం వ్యాక్సిన్లపై స్పష్టతనిచ్చింది. కరోనా ఒక డోసును రూ.150కే తయారీ సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఈ మేరకు కొనుగోలు చేసిన టీకాలను రాష్ట్రాలకు సరఫరా చేయనున్నట్లు వెల్లడించింది. ఇటీవల ఓ టీకా తయారీ సంస్థ కేంద్రానికి ఒక డోసుకు రూ.150, రాష్ట్రాలకు రూ.400, ప్రైవేటు హాస్పిటల్స్‌కు రూ.600కు సరఫరా చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.దీంతో వ్యాక్సిన్ల ధరలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. అలాగే శనివారం కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ వ్యాక్సిన్ల ధరలను తప్పుపట్టారు. వ్యాక్సిన్‌కు రాష్ట్ర ప్రభుత్వాలు రూ.400 చెల్లించడం అంటే అమెరికా, యూకే, ఈయూ, సౌదీ, బంగ్లాదేశ్, సౌతాఫ్రికా చెల్లించే దానికంటే ఎక్కువ అన్నారు. మేడిన్ ఇండియా టీకాకు అత్యధిక ధరనా? అని ప్రశ్నించారు. రూ.150కే విక్రయించినా కంపెనీ లాభాలు పొందుతుందన్నారు. ధరలపై మరోసారి పునరాలోచించాలని కేంద్రానికి సూచించారు. ఈ క్రమంలోనే కేంద్ర ఆరోగ్యశాఖ స్పందించింది.




## భారత్‌లో పరిస్థితి ఘోరం:డబ్ల్యూహెచ్‌ఓ



జెనీవా,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: భారతదేశంలో పెరుగుతున్న కరోనా సెకండ్ వేవ్ ఇన్ఫెక్షన్ కేసుల పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. వైరస్ ఎంత తీవ్రంగా ఉంటుందో సెకండ్ వేవ్ గుర్తుచేస్తున్నదని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అథోనం ఘెబ్రేయెస్ అన్నారు. జెనీవాలో జరిగిన వర్చువల్ బ్రీఫింగ్ సందర్భంగా ఆక్సిజన్ కొరత, దవాఖానల్లో బెడ్స్ కొరత, రెమ్‌డెసివిర్ వంటి ప్రధాన అత్యవసర ఔషధాల కొరత కారణంగా భారత్‌లో ప్రతి రోజు గడిచేకొద్దీ పరిస్థితి చేతులెత్తేస్తున్నట్లు కనిపిస్తోంది అని ఘెబ్రేస్ తెలపారు.25 నుంచి 59 ఏండ్ల మధ్య వయస్కుల్లో ఇన్‌ఫెక్షన్ వేగంగా పెరుగుతున్నదని టెడ్రోస్ చెప్పారు. కరోనా యొక్క కొత్త వేరియంట్ మరింత వ్యాప్తి చెందే ఫలితం కావచ్చునన్నారు. ప్రపంచవ్యాప్తంగా మరింత వేగంగా టీకాలు వేయడం అవసరమని పేర్కొన్నారు. ఆగ్నేయాసియాలో ఇన్‌ఫెక్షన్ మరణాల సంఖ్యను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మరోవైపు, అనేక దేశాల్లో ఉన్న భారతీయ మిషన్లు అక్కడ ప్రభుత్వాలు, సంస్థలతో ఆక్సిజన్, రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్‌తోపాటు ఇతర ఔషధాల కోసం చర్చలు జరుపుతున్నాయి. యూఏఈ, సింగపూర్,

(మిగతా 2లో...)

# పాటలే సినీ పరిశ్రమకు దగ్గర చేశాయి

## సినీ గేయరచయిత తైదల బాపు



మంచిర్యాల,ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:ఆసక్తి, అంతకు మించి పట్టుదల సినిమా రంగం వైపు వెళ్ళేందుకు దోహదపడితే పాటలే సినీ పరిశ్రమకు దగ్గర చేసి గుర్తింపు తెచ్చిపెట్టాయని సీని గేయరచయిత తైదల బాపు అన్నారు. ఆదివారం తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో శనివారంప్రజాపాలన తో అయన ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఎంచుకున్న పనిని ఇష్టంగా పట్టుదలతో కృషి చేస్తే విజయాలకు చేరు అవుతామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సినీ పరిశ్రమ అక్క ఇబ్బందులు ఎదుర్కొంటుంది అని, కళాకారులు సైతం అనేక సమస్యలను అధిగమించాల్సి వస్తుందని అన్నారు. అయితే ఎన్ని ఇబ్బందులు ఉన్నా కళలను బతికించు కోవాలని ఈ సీని పరిశ్రమ ద్వారా ప్రజలకు వినోదంతో పాటు విజ్ఞానాన్ని మంచి సందేశాన్ని అందించాలని అన్నారు.

**సింగరేణి కార్మికునికుటుంబము నుంచి..**

సినిమా రంగంలో రాణించాలంటే పెద్ద పెద్ద హీరోలకు బంధువులై ఉండాలని, రాజకీయ నేపథ్యం కలిగి ఉండడాలని , ఇంకా అనేక అపోహలు నేడు ప్రజల్లో ఉన్నాయి. ఐతే బాపు వాటన్నింటి నీ పటాపంచలు చేశారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం టౌన్షిప్ కు చెందిన ఒక సామాన్య సింగరేణి కార్మికుని కుటుంబంలో ఆయన జన్మించారు. నమాజంలో తనకంటూ ఒక గుర్తింపు ఉండాలని భావించి తనకు ఇష్టమైన గేయ రచనల ద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఐతే నాలుగు వందల కు పైగా పాటలు రాసి అనదైన ముద్ర వేసుకున్న బాపు నేటి యువతకు ఆదర్శంగా మారారు. 16గర్ల్ ప్రెండ్, ఇదే నా మొదటి ప్రేమలేఖ, ప్రేమలో పావని కళ్యాణ్, జానకి వెడ్స్ శ్రీరామ్, పటాస్ లాంటి సినిమా లకు మంచి పాటలను అందించారు. ప్రస్తుతం బాపు ఆర్ట్ పథకం పై సంపూర్ణేష్ బాబు హిరో గా తను నిర్మాత గా భారీ బడ్జెట్ తో పెద్ద సినిమా కు శ్రీకారం చుట్టారు. ఈ మద్యం కాలంలో నే మంచిర్యల జిల్లా కేంద్ర లో సినిమా సూటింగ్ పూర్తి చేశారు.

**సామాజిక సేవలో తనదైన గుర్తింపు.**

ఒక దిక్కు సినిమా పరిశ్రమలో రాణిస్తూ ఆయనకు గుర్తింపు వచ్చిన ప్రజల కోసం తనదైన శైలిలో సామాజిక సేవలో సైతం ముందున్నారని చెప్పుకోవచ్చు. కోవిడ్ లాక్ డౌన్ సమయంలో పేదలకు చేయుతనిచ్చారు. అంతేకాకుండా అనేక సందర్భాల్లో వివిధ సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహించి స్థానిక ప్రజలను , యువత ను బాగస్వాములు చేసి తనదైన ముద్ర వేశారు. ఆయన సేవలకు పలు సంస్థలు అవార్డులు,. రివార్డులు ఇచ్చి సత్కరించాయి. ఆదివారం పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న బాపుకు స్థానికులు , అయన మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. సినీరంగంలో ఇప్పుడిప్పుడే నిర్మాత గా అడుగు పెడుతున్న బాపు మరిన్ని విజయాలు స్వంతం చేసుకోవాలని కోరుకుందాం.

## ఏప్రిల్ 25న మహావీర్ జయంతి

రాయికల్ , ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): ఏప్రిల్ 25 ఆదివారం రోజున మహావీర్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ జి. రవి ఆదేశాల మేరకు రాయికల్ పట్టణం లో ఎలాంటి జీవ హింస చేయరాదని, మాంస విక్రయాలు చేయరాదని రాయికల్ పురపాలక కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ ప్రకటన లో తెలియజేశారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులకు బియ్యం పంపిణీ



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం మండలంలోని ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న 155 మంది ఉపాధ్యాయులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 25 కేజీల సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి నూతి రమేష్ రాజ్ పాల్గొని ఉపాధ్యాయులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ 19 కారణంగా మూసివేయబడిన ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఆదుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయులకు రెండు వేల రూపాయలతో నగదు తోపాటు 25 కిలోల బియ్యం పంపిణీ చేయాలని ప్రకటించింది.ప్రైవేటు ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్ ఎంపిటిసి కుందారపు యశోద కొమురయ్య తహాశీల్దార్ కె నాగలక్ష్మి కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కప్పల మల్లయ్య (75) గురువారం తెల్లవారుజామున ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయాడు. చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో భార్య రాములమ్మ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె రాఘవేంద్ర గౌడ్ తెలిపారు.

## కరోనా వ్యాక్సిన్ పై అపోహలు వద్దు

**కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్**



మేడిపల్లి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి):కరోనా వ్యాక్సిన్ పై అపోహలకు తావునివ్వకుండా 45 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంది శ్రీధర్ ప్రజలకు సూచించారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి డోస్ కరోనా వ్యాక్సిన్ నందికంది శ్రీధర్ వేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ రెండో దశలో విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖాలకు మాస్కులు, శానిటైజర్ లు, సామాజిక దూరాన్ని పాటిస్తూ అవసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పద్మావతి కాలనీల్లో సోడియం హైపోక్లోరైట్ పిచికారి

**కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి**



మేడిపల్లి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా వైరస్ వ్యాప్తి రెండోదశ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉప్పల్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మందుముల్ల రజితపరమేశ్వర్ రెడ్డి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. డివిజన్లోని కాలనీల్లో ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందితో చెత్త తొలగిస్తూ పారిశుద్ధ్యంను మెరుగు పరుస్తున్నారు. అందులో భాగంగా శనివారం పద్మావతి కాలనీ తదితర కాలనీలలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, నవీన్, భాస్కర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సతీష్, మల్లేష్ ,బిక్షపతి ,వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లో నాలా అక్రమణలపై సర్వే



మేడిపల్లి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) : చిల్కానగర్ డివిజన్లోని హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు నాలా ఆక్రమణలపై సర్వే చేయాలని గతంలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ రెవిన్యూ, జిహెచ్ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అధికారులు నాలా అక్రమణలపై సర్వే నిర్వహించారు. నాలా వెంపటి అక్రమ కట్టడాలను గుర్తించారు. నాలా వెంపటి ఎక్కడెక్కడ నాల కుదించబడింది వాటిని నోట్ చేసుకుని నాలా ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ కు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ విభాగం సర్వేయర్ ప్రశాంత్ ,జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రావణి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ నాగేందర్, ఏఈ రాజ్కుమార్ మరియు డివిజన్ అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...



బీరుపూర్, ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో ఐకేపీ వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ రిక్కల ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేడీసీసీ మెంబెర్ ముప్పాల రాంచందర్ రావు జెడ్పీటీసీ పాత పద్మరమేష్ వైస్ ఎంపీపీ లక్ష్మన్ రావు జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కోలుముల రమణ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మెరుగు రాజేశం ఉప సర్పంచ్ ఆవునురీ సత్తవ్వ గ్రామ ఎంపిటిసి ఎడ్ల సృజన సుషీన్ గ్రామ ప్రజలు రైతులు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రంది



ఖమ్మం టౌన్ ఏప్రియల్ 24 ప్రజాపాలన :కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు తమ నిదులుగా చెప్పుకుంట్టు ప్రజలను టీఆరేస్ ప్రభుత్వం మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)విమర్శించారు. శనివారం ఖమ్మం లోని 12 వ డివిజన్ లో జరిగిన ఎన్నికల ప్రచారం లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు. జనసేన. టిడిపి. పార్టీలు బలపరుస్తున్న బిజెపి అభ్యర్థి కృష్ణవేణి ని గెలిపించాలని కోరారు. సొమ్ము కేంద్రానిది షోకు రాష్టానిది అన్నట్లుగా ఉందన్నారు. డివిజన్ లోని ఇంటింటికి తిరిగి అభ్యర్థి విజయం కోసం ప్రచారం చేశారు. కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా బిజెపి మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎండి ఖజా తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ క్రాస్ రోడ్ వద్ద గంజాయి పట్టివేత



మధిర ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) :బోనకల్ క్రాస్ రోడ్ వద్ద మూడు ఆటోలో తూర్పు గోదావరి జిల్లా పాలగడ్డ నుండి హైదరాబాదుకు తరలిస్తున్న గంజాయిని పక్కా సమాచారంతో టాస్కోర్స్ పోలీసులు స్థానిక పోలీసుల సహాయంతో దాడులు చేశారు. 3 ఆటోలలో సుమారు 3 క్వింటాల్ గంజాయి పట్టుకున్నారు. వీటి విలువ సుమారు 52 లక్షల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయితో పాటు 3 ఆటోలు 4గురు వ్యక్తుల మీద కేసు నమోదు చేసి గంజాయిని స్థానిక బోనకల్ పోలీస్టేషన్లో అప్పగించారు.. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:ఎస్సై దేవం బోట్ల రాజు

దోమ, 24 ఏప్రిల్ ప్రజాపాలన ప్రతినిధి : పరిగి నియోజక వర్గం, దోమ మండలం కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై దేవంబోట్ల రాజు శనివారం బట్లసందారం సర్పంచ్ వార్ల రాములు సమక్షంలో బట్ల సందారం గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 68,69 జారీ చేయడం జరిగిందని తెలిపారు. జీవో-68 నిబంధనల ప్రకారం గ్రామంలోని ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని,సామాజిక దూరం పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో, పనిచేయుచున్న స్థలాలలో, వ్యాపార లావాదేవీల విషయంలో,ప్రయాణిస్తున్న సందర్బాలలో పై నియమాలను పాటించాలని తెలిపారు. జీవో-69 నిబంధనల ప్రకారం సభలు, సమావేశలు,ఊరేగింపులు, విందులు చేయరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు డైల్ చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,బట్ల సందారం గ్రామస్థులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి



పాలేరు ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పిఎసిఎస్ అధ్యక్షులు ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ ఇంటురి శేఖర్, ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించింది రైతులకు ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఇంటురి బేబీ,మల్లీ డి వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌కు పాకిస్తాన్ ప్రధాని సంఘీభావం

ఇస్లామాబాద్ : కరోనా మహమ్మారిపై పోరాడుతోన్న భారత్‌కు పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సంఘీభావం ప్రకటించారు. కరోనా నుంచి భారత్ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచమంతా ఏకమై మహమ్మారిపై పోరాడాలని ఇమ్రాన్ ఖాన్ పిలుపునిచ్చారు. ఇండియాలో కరోనా సెకండ్ వేవ్ ఉద్ధృతంగా ఉన్న ఈ సమయంలో తాము భారత ప్రజల కోసం ప్రార్థిస్తున్నామని పాకిస్తాన్ సమాచార శాఖ మంత్రి ఫవద్ హుస్సేన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కష్ట సమయంలో మా భారత ప్రజల కోసం మేము ప్రార్థిస్తున్నాం. దేవుడు దయ చూపాలి. త్వరలోనే ఈ కష్టాలు తొలగిపోవాలి అని ఆయన శనివారం ట్వీట్ చేశారు. ఇండియాలో కరోనా కేసులు రోజుకో రికార్డు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గడిచిన 24 గంటల్లో ఏకంగా 3.42 లక్షల కేసులు నమోదయ్యాయి. అటు పాకిస్థాన్‌లోనూ కరోనా ఉద్ధృతి కొనసాగుతోంది. కరోనా మహమ్మారి విరుచుకుపడినప్పటి నుంచీ ఎప్పుడూ లేని విధంగా పాకిస్థాన్‌లో ఒకే రోజులో 157 మంది మృత్యువాత పడ్డారు.

## భారత్‌లో పరిస్థితి ఘోరం:డబ్ల్యూహెచ్ఓ

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని ఆగ్నేయాసియా దేశాల నుంచి ఆక్సిజన్‌ను సరఫం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రష్యా కూడా ఆక్సిజన్ సరఫరాకు సహాయం చేయడానికి ముందుకొచ్చింది.

ముడి పదార్థాలపై అమెరికా మౌనం

భారతదేశంలో వ్యాక్సిన్ల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను ఈయూ, బ్రిటన్, అమెరికా దేశాలు సరఫరా చేయడంలేదు. ముడి పదార్థాలు సరఫరా చేయడంపై మౌనందాల్చిన అమెరికా.. తమ దేశ పౌరుల ఆరోగ్య భద్రతే తమకు మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేయడం గమనార్హం.

## వి.ఆర్.ఎమ్ డి. కరీం కుటుంబానికి ఆర్థిక సహాయం



మల్లాపూర్, ఏప్రిల్ 24 ప్రజాపాలన ప్రతినిధి :మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో వి.ఆర్.ఎ ఎమ్ డి. కరీం అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. అతని కుటుంబ సభ్యులను శనివారం తహశీల్దార్ రవీందర్ మరియు సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్ పరామర్శించి, ఎమ్ డి. కరీం దహన కార్యక్రమాల నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, వీఆర్వో జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## మనోధైర్యం వ్యక్తిగత పరిశుభ్రతనే శ్రీ రామరక్ష :జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత



జగిత్యాల, ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): ధరూర్ క్యాంపులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సందర్శించి కోవిడ్ వాక్సిన్ అందిస్తున్న సరళిని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మనోధైర్యం వ్యక్తిగత పరిశుభ్రతనే శ్రీరామ రక్ష అని అన్నారు. కోవిడ్ కేసుల గురించి సంబందిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వాక్సిన్ తీసుకున్న తర్వాత కూడ కరోనా వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని పౌష్టికాహారం తీసుకుని తగు జాగ్రతలు పాటించాలని తెలిపారు. జగిత్యాల జిల్లాలో రెండవ దశ కరోనా వ్యాధి సోకకుండ తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. కోవిడ్ కు సంబంధించిన వైద్య సామాగ్రిని అవసరమైన మందులను అందుబాటులో ఎప్పటికప్పుడు ఉండాలని వైద్యులకు సూచించారు.

## కరోనా కట్టడికి గ్రామంలో శానిటేషన్ చర్యలు

పటాన్చేర్/గుమ్మడిదల, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో సర్పంచ్ తిరుమల వాసు ఆధ్వర్యంలో గ్రామంలోని పురవీధుల్లో రోడ్లన్నీ శుభ్రపరిచి శానిటేషన్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరోనా కట్టడికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రజలు కూడా తమకు సహకరించాలని ప్రతి ఒక్కరు మాస్కు ధరించి భౌతిక దూరాన్ని పాటిస్తూ కర్ఫ్యూ కి సహకరించి అత్యవసరం అయితే తప్ప బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జంతు వధ శాలలను మూసివేయాలి

బెల్లంపల్లి మార్చి 24 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని జంతు వధ శాలాలను మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం నాడు మహావీర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బెల్లంపెల్లి మున్సిపాలిటీ పరిధిలోని చికెన్, మటన్ షాప్ లను మూసివేయాలని లేనిచో లైసెన్సులు రద్దు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆమె తెలిపారు.

## అక్రమంగా దాచిపెట్టిన పొగాకు ఉత్పత్తులను పట్టుకున్న పోలీసులు



బెల్లంపల్లి మార్చి 24 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణంలో అక్రమంగా దాచిపెట్టిన పొగాకు ఉత్పత్తులైన అంబార్, పూల్చాప్, విమల్, తదితర లక్షల రూపాయల విలువైన పాకెట్లను స్వాధీనం చేసుకున్న బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు. శనివారం నాడు ముందస్తు సమాచారం మేరకు స్థానిక పెంటయ్య పాన్ షాప్ లో సోదాలు నిర్వహించగా పొగాకు ఉత్పత్తులు అయినా అంబార్, పూల్ చాప్, విమల్, లాంటి పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలో ఎంత నిఘా ఉంచినా పొగాకు ఉత్పత్తుల అమ్మకం మాత్రం దొంగచాటుగా నడిపిస్తూనే ఉన్నారు. ఒక్కో అంబార్ పాకెట్ ను 30 రూపాయల నుండి 60 రూపాయలకు అమ్మ కాలు చేస్తున్నారంటే వ్యాపారాలు ఎలా కొనసాగుతున్నాయో ఊహించవచ్చు.

## గోశాలను సందర్శించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు/అమీన్పూర్ :హిందూ ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉంది, గోమాతను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ లో గల గోశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహాగౌడ్, ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. ఫొటో: గోశాలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,



# మహారాష్ట్ర కోవిడ్ కేసులు మంచిర్యాల కు రాకుండా చర్యలు తీసుకోండి



బెల్లంపల్లి మార్చి 24 ప్రజా పాలన ప్రతినిధి:మహారాష్ట్రలో కోవిడ్ కేసులు పెరిగిపోయి సరైన సమయంలో వైద్య సహాయం అందక చనిపోతున్నారని, వైద్య సదుపాయం పొందడానికి పొరుగునే ఉన్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి కేసులను తీసుకువచ్చి వైద్య సదుపాయం పొందుతున్నారని దాని ఫలితంగా మంచిర్యాల జిల్లాలో కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని మహారాష్ట్ర కేసులు తెలంగాణలోని మన జిల్లాలో కి రాకుండా కట్టడి చేయాలని మంచిర్యాల జిల్లాలోని ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండా బత్తిని రావెమ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కు విజ్ఞాపన పత్రం అందజేశారు, మహారాష్ట్ర నుండి వైద్యం కోన చాలామంది మంచిర్యాల జిల్లా కేంద్రానికి వస్తున్నారనీ మహారాష్ట్రలోని సిరువంచ మంచిర్యాల జిల్లా కేంద్రానికి 63 కి.మీ ఉంటుందని భావించి కరీంనగర్ హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా వాళ్ళు మన జిల్లా కేంద్రానికి వచ్చి వైద్య సదుపాయం పొందుతున్నారని ఒక్కొక్క కోవిడ్ పేషెంట్ వెంట వారి కుటుంబ సభ్యులు 5నుండి 6 గురు వస్తున్నారని వాళ్లను అంబులెన్స్ డ్రైవర్లు కారు డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులను ఇక్కడే వదిలి వెళ్లి పోతున్నారని, హాస్పిటల్స్ లో రోగిని తప్ప ఎవ్వరిని లోపలికి రానివ్వరు కాబట్టి మిగతా వారు మంచిర్యాల లోని హోటల్స్, లాడ్జిలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల వద్ద చాయి కొట్టులవద్ద జ్యూస్ బండ్ల దగ్గర విచ్చలవిడిగా తిరుగుతున్నారని, వారందరి ద్వారా మన జిల్లా ప్రజలందరూ వైరస్ బారిన పడుతున్నారని అన్నారు. విద్య, వైద్యం పరంగా మరియు కలెక్టర్ కార్యాలయాలకు ప్రతి రోజు మన నియోజకవర్గ ప్రజలు జిల్లా కేంద్రానికి రాక పోకలు జరుపుతుంటారు కావున మహారాష్ట్ర నుండి కోవిడ్ రోగితో వచ్చిన కుటుంబ సభ్యులు వాళ్ళు ఊరు మొత్తం తిరుగుతున్నారు కాబట్టి మన వాళ్లు కరోనా వైరస్ కు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వెంటనే మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యేలు అందరూ మహారాష్ట్ర కేసులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర నుండి రోజుకు 20 నుండి 25 అంబులెన్సులు, అద్దె కార్లు వస్తున్నాయంటే 50% మంచిర్యాల ఆసుపత్రుల్లో వాళ్లే ఉన్నారు అంటే మన జిల్లా పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు కాబట్టి మానవతా దృక్పథం తో మీరు మన జిల్లాలోని ఎం ఎల్ ఏ లు అందరు ఈ విషయంపై చర్చించి పిట్టల్లా రాలిపోతున్న మన జిల్లాలోని బారిన పడకుండా అన్ని నియొజకవర్గాల ప్రజల గురించి ఆలోచించి పక్క రాష్ట్రంలోని కోవిడ్ రోగులను తీసుకు వచ్చే వాహనాలు, అంబులెన్సులు మన జిల్లా కేంద్రానికి రాకుండా రాష్ట్ర సరిహద్దుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కోవిడ్ పేరుతో లక్షలు దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు

### ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్

### ప్రైవేట్ ఆస్పత్రుల పై దృష్టి పెట్టాలి



ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్24(ప్రజా పాలన, ప్రతినిధి): కరోనా కేసులు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీ ఎక్కువైందని, అలాంటి ఆస్పత్రుల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేటాయించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరోనా కేసులు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రైవేట్ వైద్య సంస్థలు హద్దు అదుపు లేకుండా రోగులపై లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరోనా ను ఆరోగ్యశ్రీ లో చేర్చి నిరు పేద ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు ఆస్పత్రు లలో ఫీజు నియంత్రణకు కమిటీ వేసి విధి విధానాలను రూపొందించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ ను ఉచితంగా వేయాలని, కొరత పేరుతో నిర్లక్ష్యం చేయవద్దని, ప్రభుత్వ, ప్రైవేటు, ఆసుపత్రులలో కనీస సౌకర్యాలు కల్పించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## హెచ్. ఎం. డబ్ల్యు. ఎస్. అధికారులకు వినతి



బాలపూర్:(ప్రతినిధి) ప్రజాపాలన : నాదర్గుల్ పాత గ్రామంలోనీ వివిధ బస్తీలో కృష్ణ వాటర్ జంక్షన్ లు ఇచ్చిన లింకులు త్వరగా కలపమని బిజెపి నేతలు స్థానిక కార్పొరేటర్లు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులకు వినతి సమర్పించారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ పాత గ్రామంలో ఉన్నటువంటి వివిధ బస్తీలో కృష్ణ వాటర్ జంక్షన్లు లింకులు త్వరగా కలపమని నేతలు స్థానిక కార్పొరేటర్లు కలిసి హెచ్. ఎం. డబ్ల్యు ఎస్ జి. ఎం. శ్రీనివాస్ రెడ్డికి, అదేవిధంగా ఏ.జీ.ఎం. గోవింద్ గౌడ్, మేనేజర్ గారికి శనివారం నాడు వినతిపత్రం సమర్పించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్లు మాట్లాడుతూ........ నాదర్గుల్ గ్రామంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర ఉన్న 10 లక్షలు కృష్ణ వాటర్ ట్యాంకర్ నుండి నాదర్గుల్ పాత గ్రామంలో అన్ని బస్తీలలో జంక్షన్లు ఇచ్చి లింకులు త్వరగా కలిపి వేసవికాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడమని కోరారు. హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులు వెంబడే స్పందించి ఎక్కడైతే జంక్షన్లు కు ఇచ్చినవి లింకులు కలిపి కృష్ణ వాటర్ ఇవ్వమని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొమ్మిదో డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, 27 వ డివిజన్ కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంను తొలగించాలని కార్పొరేటర్కు వినతి



మేడిపల్లి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) : హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్లో రోడ్డున విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని దాన్ని పక్కకు జరిపించాలని స్థానిక కార్పొరేటర్ కక్కరేణి చేతన హరిష్ కు కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ చేతన హరీష్ విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని స్థానిక కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్తానికులు నరేందర్, రాజు, శ్యామ్, సిద్దులు శ్రీనివాస్, సిద్దేశ్వర్, లక్ష్మణ్, రాజు, వెంకటేష్, రాంచందర్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత గొర్రెల పంపిణీ



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గొర్రెల సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాంచందర్ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ పాల్గొని గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 12 మంది లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు గొర్రెలను పెంచుకొని లబ్ధి పొందాలని అన్నారు. అనంతరం పశు వైద్యాధికారి డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గొర్రెలు మరియు పశువులు ఎండల బారినపడకుండా తగు చర్యలు తీసుకోని తమ జీవాలను కాపాడుకోవాలని రైతులకు తెలియజేశారు. మిగతా లబ్ధిదారులకు జూన్ నుండి వివిధ గ్రామాలలో పంపిణీ ప్రారంభిస్తామని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావటి మత్స్యగిరి జిల్లా ఏడి డాక్టర్ ఐలయ్య పశు వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చేర్/అమీన్పూర్ :బీరంగూడ నుండి కిష్టారెడ్డి పేట వరకు నిర్మిస్తున్న సుమారు 50 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 100 ఫీట్ల రహదారి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వంద ఫీట్ల రహదారికి అనుసంధానంగా కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ కృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సంజాయ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున 35వ డివిజన్ తెరాస పార్టీ అభ్యర్థి సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ తరపున 35వ డివిజన్ లో ఇంటింటికి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు.


పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన **బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.**
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో **మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.**
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. **కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.**
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ **మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.**

**ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...**

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
ఆ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
పూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్, జై పూలే, జై భారత్

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**ఆదివారం 25, ఏప్రిల్ 2021**


# నీరుగారిన పాలనా నాణ్యత

భావి పరిస్థితులను ముందుగా ఊహించడం, ఆ పరిస్థితుల నెదుర్కొనేందుకు పటిష్ఠ చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టడం, సంబంధిత కార్యకలాపాలకు మార్గదర్శకాలను రూపొందించుకోవడం, ఆర్థిక వనరుల కేటాయింపు, సకల కార్యకలాపాలను సమన్వయ సహకారాలతో అమలుపరచడం పాలన ప్రాథమిక కర్తవ్యాలు. మరి ఈ వ్యవహారాలన్నీ ఇప్పుడు నల్ల బోర్డు - సుద్దముక్క, టైప్ రైటర్, ఐటిఐ తయారు చేసిన నల్ల టెలిఫోన్ల కాలం నాటికి తిరోగమించాయి! తత్ఫలితమే అంతటా అన్నీ కొరత, రుణగ్రస్తత, వ్యాధులు, మరణాలు. రెండుసంవత్సరాల క్రితం దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీకి రికార్డు స్థాయి మెజారిటీతో మళ్ళీ అధికారాన్ని దత్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండో ప్రభుత్వ మూడో సంవత్సరంలోకి ప్రవేశించనున్నాం. మనం ఎటువంటి పాలన పొందుతున్నాం, దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో సమీక్షించుకోవాల్సిన సందర్భమిది. దాదాపు 26 కోట్ల కుటుంబాలు ప్రతి రోజు కడుపునిండా తిండి కోసం అవురావురుమంటున్నాయి. ఆహార భద్రతే లేనప్పుడు ఆ కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు, మంచి వేతనాలు/ఆదాయాలు, గృహ వసతి, ఆరోగ్య భద్రత, విద్య మొదలైనవి సవ్యంగా లభిస్తున్నాయని, లభించగలవని చెప్పగలమా? మన దేశంలో ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు, పాలు, పండ్లు, కూరగాయలు సమృద్ధంగా ఉత్పత్తవడంతో పాటు మాంసం, చేపలు అపారంగా లభ్యమవుతున్నాయి. ప్రతి ఒక్కరికీ ఆహారం సంపూర్ణంగా అందుబాటులో ఉండాలనేది మన ధ్యేయం. ఈ లక్ష్య పరిపూర్తిలో మనం పురోగతి సాధిస్తున్నామా? సాధిస్తున్నట్టయితే మన పిల్లలు రక్తహీనత, వయస్సుకు అనుగుణంగా ఎదుగుదల లోపం మొదలైన వాటితో ఎందుకు బాధపడుతున్నారు? నాల్గవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-(2015-16) ప్రకారం 58.6 శాతం మంది బాలలు రక్త హీనతతోనూ, 38.4 శాతం మంది పిల్లలు ఎదుగుదల లోపంతోనూ బాధపడుతున్నారు. అంతకుముందు అంటే 2005-06లో నిర్వహించిన మూడవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించిన ఫలితాల కంటే ఇవి మెరుగైనవి. ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2019-20 ప్రారంభమయింది, కరోనా మహమ్మారి కారణంగా అది అసంపూర్ణంగా మిగిలిపోయింది. అయితే (అందుబాటులో ఉన్న) 22 రాష్ట్రాలకు సంబంధించిన సమాచారం ప్రకారం 18 రాష్ట్రాలలో బాలల్లో రక్తహీనత పెరిగింది. 13 రాష్ట్రాలలో ఎదుగుదల లోపానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఇతోధికమయ్యాయి. ఎంత బాధాకరంగా ఉన్నాయి ఈ వాస్తవాలు! గత మూడు సంవత్సరాలుగా స్థూల దేశీయోత్పత్తి, తలసరి ఆదాయం క్రమంగా తగ్గిపోతున్నాయి ధరలు పెరుగుతున్నాయి. జెండర్ అసమానతలు మరింతగా పెచ్చరిల్లిపోతున్నాయి. కరోనా మహమ్మారితో ఈ పరిస్థితులు మరింత విషమించాయి. నిజానికి 2020 జనవరి 30న కొవిడ్-19 మొదటికేసు వెలుగులోకిరాక పూర్వమే మన ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి జారిపోవడం ఆరంభమయింది. ఆర్థిక మాంద్యం మన పాలకుల తప్పిదాల ఫలితమే. మహమ్మారి ఒక సహజ విపత్తు. అయితే అధికారంలో ఉన్న వారి బాధ్యతారాహిత్యం వల్లే అది మహోగ్రమయింది. ప్రజలను తప్పుపట్టడం అర్థరహితం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మన ఆర్థికవ్యవస్థ పరిస్థితి మరింతగా దిగజారిపోనున్నది. ఉద్యోగాలు భారీగా మటుమాయమవనున్నాయి. పురుషుల కంటే మహిళలు అధిక సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోనున్నారు. తాత్కాలిక ఉద్యోగుల శాశ్వత కష్టాలు ఖాయం. వేతనాలు, ఆదాయాలు తగ్గిపోతాయి. మధ్యతరహా, చిన్నతరహా, సూక్ష్మ పరిశ్రమలు మరింతగా మూతపడతాయి. మళ్ళీ స్వస్థలాలకు వలసలు ముమ్మరమయ్యే అవకాశముంది. మరిన్ని కుటుంబాలు పేదరికం, రుణగ్రస్తతలోకి జారిపోనున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రతి ఒక్కరూ వారు 2019-20 లేదా 2020-21లో ఉన్న పరిస్థితుల కంటే 2021-22లో చాలా ఘోరమైన పరిస్థితుల నెదుర్కోవలసిరావడం అనివార్యంగా కన్పిస్తోంది. '2020లో కొవిడ్‌పై యుద్ధంలో మనం విజయం సాధించాము'అని 2021 ఏప్రిల్ 17న నరేంద్ర మోదీ అన్నారు. మరి మరోసారి లాక్‌డౌన్ విధించడం అనివార్యంగా ఎందుకు కన్పిస్తోంది? ఇందుకు బాధ్యతలను రాష్ట్రాలపై మోపారు! రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఒక్కో కార్యకలాపాన్ని క్రమంగా నిలిపివేస్తున్నాయి. మరికొద్దిరోజులలోనే సకల కార్యకలాపాలను నిలిపివేసే అవకాశం ఎంతైనా ఉంది. చూస్తుంటే లాక్‌డౌన్ మన జీవితాలలో అంతర్భాగమై పోయేట్టుగా ఉంది సుమా! ఈలోగా వాక్సిన్లు, ఆక్సిజన్ సిలిండర్లు, వెంటిలేటర్లు, ఐసియు పడకల కొరతతో కొవిడ్ బాధితులు వందల సంఖ్యలో చనిపోతున్నారు. లక్షలాది రోగులకు సరైన వైద్యం అందుబాటులో లేకుండా పోయింది. ఆర్థిక సంక్షోభాన్ని నివారించడంలోను, మహమ్మారి విపత్తును అదుపు చేయడం లోను ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. అయితే బుకాయింపు, బెదిరింపులతో తనను తాను సమర్థించుకొంటోంది. సామాజిక మాధ్యమాలలో పాలకులకు అనుకూలంగా వ్యవహరించే దళాలకు కొదవేముంది? ప్రజా శ్రేయస్సుకు చిత్తశుద్ధితో కృషి చేసే ప్రభుత్వమయితే మీరు ఈ క్రింద పేర్కొన్న పరిస్థితులను ఊహించగలరా? కొవిడ్ బాధితులను ఆదుకునేందుకు తక్షణమే సహాయమందించాలని ముఖ్యమంత్రులు ఫోన్ కాల్ మీద ఫోన్ కాల్ చేస్తున్నా పట్టించుకోకుండా ప్రధానమంత్రి ప్రతిరోజూ ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉండడమేమిటి?బీ వాక్సిన్ల, ఆక్సిజన్ సిలిండర్ల, రెమ్‌డెసివర్, ఐసియు పడకల, సంబంధిత ఔషధాల కొరత ఎంత మాత్రం లేదని పదే పదే ప్రకటిస్తూవచ్చిన ఆరోగ్య మంత్రి అత్యంత కీలక, అవసరమైన సమయంలో ఎవరికీ అందుబాటులో లేకుండా పోవడమేమిటి?బీ విదేశీ కంపెనీలు ఉత్పత్తిచేస్తున్న వాక్సిన్లను ఆమోదించి, వాటిని దిగుమతి చేసుకోవాలన్న సూచనను 'విదేశీ ఫార్మాస్యూటికల్ కంపెనీల తరఫున ఇది లాబీయింగ్ కాదా?' అని అపహసించిన మంత్రి, టీకాలను దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినప్పుడు తన సంస్కారరహిత వ్యాఖ్యకు క్షమాపణలు చెప్పక పోవడం ఎలాంటి సభ్యత?కోవిషీల్డ్ వాక్సిన్ ఉత్పత్తిని వేగవంతం చేసేందుకు రూ.3000 కోట్ల ఆర్థికసహాయమందించాలన్న సీరమ్ ఇన్‌స్టిట్యూట్ అభ్యర్థనపట్ల ఆర్థికమంత్రి మౌనం వహించడం సబబేనా?బీ వాక్సిన్ల ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కోవిషీల్డ్, కోవాగ్జిన్లను దేశంలోని మరిన్ని కేంద్రాల నుంచి ఉత్పత్తిచేసేందుకు ఎందుకు లైసెన్స్ ఇవ్వడంలేదు?బీ వాక్సిన్లకు వివిధ ధరలు నిర్ణయించేందుకు ప్రభుత్వం ఎలా అనుమతినిచ్చింది? ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహించే వాక్సినేషన్ కార్యక్రమం నుంచి 18-45 సంవత్సరాల వయస్సు వారిని ఎందుకు మినహాయించారు?బీ ఒక మహా విపత్తు దేశ ప్రజలను అల్లకల్లోలం చేస్తుండగా అధికార పార్టీ ఎంపీలు మౌనంగా ఎందుకు ఉండిపోతున్నారు? ప్రభుత్వ విధానాలలోని లోపాలు, లొసుగులను ఎత్తి చూపేందుకు ఎందుకు భయపడుతున్నారు? పాలన ఏమిటి? భావి పరిస్థితులను ముందుగా ఊహించడం, ఆ పరిస్థితుల నెదుర్కొనేందుకు పటిష్ఠ చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టడం, సంబంధిత కార్యకలాపాలకు మార్గదర్శకాలను రూపొందించుకోవడం, ఆర్థిక వనరుల కేటాయింపు, సకల కార్యకలాపాలను సమన్వయ సహకారాలతో అమలుపరచడం కాదా? మరి ఈ వ్యవహారాలన్నీ ఇప్పుడు నల్ల బోర్డు - సుద్దముక్క టైప్‌రైటర్, ఐటిఐ తయారు చేసిన నల్ల టెలిఫోన్ల కాలం నాటికి తిరోగమించాయి! పాలన నాణ్యత పాతాళానికి పతనమయింది. తత్ఫలితమే అంతటా అన్నీ రిక్తీకరణ, రుణగ్రస్తత, వ్యాధులు, మరణాలు. 2019లో మోదీ ప్రభుత్వాన్ని మళ్ళీ అధికారానికి ఎన్నుకున్న ప్రజలు ఈ దౌర్భాగ్యాలకు అర్హులా? ఎంత మాత్రం అర్హులు కారన్నదే నా స్పష్టమైన సమాధానం.

# ఈ దేశానికి కొత్త కాదు !


ప్రాణ వాయువు అందక ...
ప్రాణాలు పోవడం ఈ దేశానికి కొత్త కాదు !
అబద్ధాన్ని నిజం అని నమ్మించి మోసం చేసినప్పుడే
నిజాయితీ ఊపిరి ఆగిపోయింది...
మతాన్ని ముందు పెట్టి ...
పక్కనున్న మనిషిని పరాయివాణ్ని చేసినప్పుడే...
మానవత్వం ఆఖరి శ్వాస విడిచింది...
డిగ్రీలున్నాయంటూ దొంగ సర్టిఫికెట్ పుట్టించినపుడే
అర్హతకు ఆయువు మూడింది...
ప్రశ్నిస్తే... దేశ ద్రోహిగా ముద్ర వేసినప్పుడే
స్వేచ్ఛ ప్రాణం పోయింది...
పార్టీలను నిలువునా చీల్చి...ప్రభుత్వాల్ని కూల్చినప్పుడే
ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ ఆగింది...
పెద్ద నోట్ల రద్దు పేరుతో పెద్ద కోట్లకు పహారా కాసినప్పుడే..
చెమట చుక్క బతుకు చితి-కి పోయింది...
ఉద్యోగాల్లేక రేపటి తరం అధోగతి పాలవుతుంటే...
పకోడీలు అమ్ముకోమన్నప్పుడే భవిష్యత్ బిక్కచచ్చిపోయింది...
చేతగాక చేతులెత్తేసి... పెట్రో ధరలు పెంచి పిండుకున్నప్పుడే
సమర్థత శవంలా చతికిల పడింది...
మండీలను ముండ మోయించి... రైతు కుత్తుక మీద కత్తి పెట్టినప్పుడే...
దేశంలో చిత్తశుద్ధికి చివరి శ్వాస పోయింది...
గడ్డాలు పెంచి... వేషాలు మార్చి...
అధికారం యావతో అంధకారాన్ని ఏలుతున్నప్పుడే...
ఆశ అడుగంటింది...
కరోనాను మించిన చేతగానితనం దేశాన్ని కమ్మేసినప్పుడే...
బతుకేంటో... రేపేంటో అనే భయం బతికి... ధైర్యాన్ని చంపేసింది !
ఇప్పుడీ వైరస్ కరోనా ఓ లెక్కా ?
కోట్లలో లక్షల మందికి వచ్చి...
లక్షల్లో వేల ప్రాణాలు పోతుంటే...
ధడేల్ ధడేల్ మని ఫిడేల్ వాయిస్తున్న నిలువు గడ్డం నీరోలు...
కనీసం ఆక్సిజన్ అందించలేని అసమర్థులు...
ఆలోచనలేని, ఆదుకోలేని, వ్యవస్థల్ని సచేతనంగా నడపలేని...
దద్దమ్మల పెద్దమ్మలు...
ఈ కరోనాలకు చలిస్తారా ?
లేని సమర్థతను ఎక్కడి నుంచి దిగుమతి చేస్తారు ?
అయినా కరోనా ఇప్పుడు మ్యుటేషన్లు చూపిస్తోందేమో...
ఏడేళ్ల నుంచి ఏడాదికో రకంగా మారుతున్న భక్త మ్యుటేషన్లు...
దేశాన్ని కమ్మేసి... అమ్మేశాయ్...
మనకి తెలియడం లేదంతే !
ఇన్ని ఊపిరులు ఆగినా... మన రాజకీయం ఆగిందా ?
కొన్ని గొర్రెలు పోతే...
ఉన్న పుర్రెలతోనే క్షుద్రం చేద్దామనే బరితెగింపు పెరిగింది తప్ప !
అందుకే...
ఆక్సిజన్ అందక ప్రాణాలు పోవడం ఈ దేశానికి కొత్త కాదు !!
కానీ ఒక్కటే ఆశ...
ఇంత జరగక ముందే...
ఒక్కడు ఊపిరి ఆడటం లేదు అంటూ విలవిలా కొట్టుకోగానే...
కళ్లు తెరిచింది అమెరికా !
ఆ ఫ్లాయిడ్ ప్రాణం విలువ...
అమెరికా పగ్గాలనే మార్చేసింది...
కొత్త భవిష్యత్ కి బాటలు వేసింది...
అందుకే అమెరికాను అభివృద్ధి చెందిన దేశం అంటారేమో !
మన కళ్ల ముందే, ఇన్ని వ్యవస్థల ఊపిరి తీసేశాం...
మనవి, మనవాళ్లవి... మన చుట్టూ ఉన్నవాళ్లవీ !
ఇన్నిన్ని ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయ్...
ఆక్సిజన్ అందక ఆయువు తీరిపోతోంది.
మరి ఇప్పుడైనా కళ్లు తెరుద్దామా ? వద్దా ?
తెలుసుకుందామా ? వద్దా ?
పోయే ప్రతీ ప్రాణం...
కొత్త ఆలోచనకి ఊపిరి పోయాలి !
మార్పు కోసం మన ప్రయత్నం మొదలవ్వాలి !
మతంలోనో... మత్తులోనో...
మూర?త్వంలోనో... మునిగిపోతే
ఏదో రోజు మన ప్రాణం కూడా ...
నిశ్శబ్దంగా నిశీధిలో కలిసిపోగలదు !!

**సగటు భారతీయులు**

# మలేరియా రహిత భారతాన్ని నిర్మిద్దాం...!

**(నేడు ప్రపంచ మలేరియా దినం' సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 2007 నుంచి 25 ఏప్రిల్ రోజున 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్యరంగాల్లో ప్రపంచ దేశాలు గుణాత్మక ఫలితాలను సాధించి, పిల్లలను మరియు పెద్దలను మలేరియా నుంచి కాపాడటం జరుగుతోంది. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల ప్రజలను మలేరియా నుంచి కాపాడటం మరియు 1 బిలియన్ జనులకు మలేరియా సోకకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. 'ప్రపంచ మలేరియా దినం -2021' నినాదంగా 'మలేరియా రహిత యజ్ఞంలో నేను ప్రథముడిగా నిలుస్తాను (జీరో మలేరియా స్టార్ట్ విత్ మీ)' అనే అంశాన్ని మరియు 'మలేరియా వ్యతిరేక లక్ష్మణరేఖలు గీద్దాం' అనే అంశాన్ని యువత కేంద్రంగా తీసుకొని సామాన్యులకు అవగాహన కల్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో దాదాపు అన్ని ప్రపంచదేశాలు 'జీరో మలేరియా' దేశాలుగా రూపాంతరం చెందే దిశలో అడుగులు వేయడం సంతోషదాయకం. ప్లాస్మోడియం పరాన్నజీవి వల్ల సంక్రమించే మలేరియా ప్రాణాంతకమైన వ్యాధిగా గుర్తించబడింది. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మానవులకు సోకే మలేరియా అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో ప్రమాదకరంగా మారడం విచారకరం. విశ్వవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా 229 మిలియన్ల ప్రజలు కొత్తగా మలేరియా బారిన పడుతున్నారని 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' తేల్చింది. 2019లో 4.09 లక్షల మలేరియా మరణాలను ప్రపంచవ్యాప్తంగా గమనించారు. వరుసగా 3 ఏండ్ల మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. విశ్వవ్యాప్తంగా 106 దేశాలకు సంబంధించిన 3.3 బిలియన్ల జనులు మలేరియా బారిన పడే ప్రమాదపు అంచున ఉన్నారు. ప్రపంచ మలేరియా నివేదిక ప్రకారం 2018లో ప్రపంచ మలేరియా కేసుల్లో 93 శాతం ఆఫ్రికా దేశాల్లోనే బయట పడటం మరియు 94 శాతం మరణాలు రికార్డు కావడం జరిగింది. ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. 2025 నాటికి మరో 25 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. మలేరియా కేసులు బయట పడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 2019లో 10 వేల కన్న తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తు చేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత 3 ఏండ్లుగా మలేరియా కేసులు నమోదు కాకుండా ఉన్నాయని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. అనేక దశాబ్దాలుగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకర మలేరియా వ్యాధిని కట్టడి చేయడానికి అంతర్జాతీయ సమాజం నడుం బిగించడం సంతోషదాయకం. మలేరియా నివారణకు వివిధ దేశాలు వివిధ రకాలైన కార్యాచరణలను అమలు పరచడంలో సఫలీకృతం కావడం గమనిస్తున్నాం. మలేరియా కట్టడికి ప్రభుత్వ రాజకీయ నిర్ణయం ప్రధానమైందిగా గుర్తించారు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ మరియు సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సకారాత్మక చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తించబడినవి. భూటాన్, కోస్టారికా మరియు నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి. 1947లో భారత్ జనాభా 330 మిలియన్లు ఉండగా, అందులో ప్రతి ఏటా 75 మిలియన్ల ప్రజలకు మలేరియా సోకడం జరిగింది. 1994లో కేసుల సంఖ్య 2.51 మిలియన్ మరియు మరణాలు 0.99 మిలియన్



గుర్తించారు. అక్టోబర్-2020 వరకు 1.57 లక్షల మలేరియా కేసులు నమోదు కాగా, 2019లో 2.86 లక్షలు నమోదైనాయ్. 2000లో 29,500 మరణాలు నమోదు కాగా 2019లో మలేరియా మరణాల సంఖ్య గణనీయంగా పడిపోయి 7,700 లకు చేరడం శుభ పరిణామంగా గుర్తించారు. ఇండియాలో మలేరియా లాంటి 'వాహక జీవి ద్వారా కలిగే వ్యాధి (వెక్టర్ బార్న్ డిసీజెస్)' జాబితాలో డెంగ్యూ, ఫైలేరియాసిస్, కాలా-అజర్, జపనీస్ ఎన్సెఫలైటిస్ మరియు చికెన్ గున్యా లాంటి ప్రమాదకర రోగాలు దేశ వైద్యరంగానికి సవాళుగా నిలిచాయి. ఐరాస రూపొందించిన 'ప్రపంచ మలేరియా నివేదిక-2020' గణాంకాల ప్రకారం ఇండియాలో మలేరియా నివారణ చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తేల్చింది. 2018 గణాంకాలతో పోల్చితే 2019లో మలేరియా కేసులు 21.3 శాతం మరియు మరణాలు 20 శాతం తగ్గాయని తెలుస్తున్నది. ఇండియాలో 2000-19 మధ్య రెండు దశాబ్దాల కాలంలో మలేరియా కేసులు 83.34 శాతం మరియు మరణాలు 92 శాతం తగ్గడంతో 'మిలినియమ్ డెవలప్‌మెంట్ గోల్స్ - 6' సాధించటంలో సఫలమైనట్లు గమనించారు. మన దేశంలో పశ్చిమ బెంగాల్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్ మరియు యంపీల్లో అధిక మలేరియా కేసులను గమనించి, 'హై బర్డన్ టు హై ఇంపాక్ట్' ప్రణాళికలను అమలుపరిచారు. 2027 నాటికి ఇండియాను 'మలేరియా రహిత దేశం'గా ప్రకటించడానికి అనేక పటిష్ట కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టడం జరుగుతోంది. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా బావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీర అవయవాలు కప్పుకునేలా దుస్తువులు ధరించడం, డోర్‌లకు నెట్స్ అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విజృంభనతో మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**కరీంనగర్ - 9949700037**

## ఎన్కతల శ్రీ శనేశ్వర దేవాలయం మూసివేత:ఆలయ ఈవో శేఖర్ గౌడ్



వికారాబాద్ ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ సద్గురు శంకర భారతి మహరాజ్ ఆశ్రమం శ్రీ శనీశ్వర దేవాలయాన్ని నేటి ( శనివారం ) నుండి 8 రోజుల పాటు కరోనా కారణంగా మూసి వేస్తున్నామని ఆలయ ఈఓ శేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట్ మండల పరిధిలో గల ఎన్కతల గ్రామంలో కొలువై భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న శనీశ్వర దేవాలయం. ఎన్కతల గ్రామంలో కరోన కేసులు ఎక్కువగా ఉన్నందున దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఆలయాన్ని మూసి వేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు రేపటి ( ఆదివారం ) నుండి ఆలయానికి రాకూడదని కోరుతున్నారు. ఆలయం నందు నిత్య పూజా కైంకర్యాలు యదావిధిగా జరుగుతాయని వివరించారు. భక్తులకు మాత్రం అనుమతి లేదని చెప్పారు. భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కరోనా లేని గ్రామంగా తీర్చిద్దేందుకు కృషి చేస్తా :సర్పంచ్ పద్మ శ్రీనివాస్



పరిగి ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:పరిగి నియోజక వర్గం, దోమ మండల పరిధిలోని బస్పలి గ్రామంలో స్వచ్ఛంద లాక్డౌన్ విజయవంతంగా కొనసాగుతుందని ప్రజలు మంచి స్పందన ఇస్తున్నారని బాస్పల్లి గ్రామ సర్పంచ్ పద్మ శ్రీనివాస్ అన్నారు.. లాక్డౌన్ సందర్భంగా సర్పంచ్ కోవిడ్ బాధితులకు పర్యవేక్షణకు వెళుతూ అలాగే ప్రజలు లాక్డౌన్ పాటిస్తున్నారా లేదా అని గ్రామ పంచాయతీ కమిటీ తో సహా గ్రామంలో తిరిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామా ప్రజల క్షేమం కొరకు లాక్డౌన్ ప్రకటించుకున్నామని, అత్యవసర పని ఉంటేనే బయటికి ప్రజలు వస్తున్నారని అన్నారు. కరోన లేని గ్రామంగా తయారు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. చింతపండు అలాగే మామిడి కాయలు వ్యాపారస్తులకు వాళ్ళ వ్యాపారం దెబ్బతినకుండా వాళ్లకు పెర్మిషన్స్ ఇచ్చామని అన్నారు . మాస్క్ పెట్టకపోయిన వాళ్ళకి రూల్స్ పాటించని వాళ్ళకి ఆంక్షలు కఠినంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉపసర్పంచ్ బిచ్చిరెడ్డి ,ఎంపీటీసీ,వార్డుమెంబెర్లు పాల్గొన్నారు.

## కరోన బారిన పడిన రాజకీయ ప్రముఖులు త్వరగా కోలుకోవాలి

### 6వ వార్డు కౌన్సిలర్ రత్లావత్ చందర్ నాయక్



వికారాబాద్ ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: కరోన బారిన పడకుండా ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని 6వ వార్డు కౌన్సిలర్ రత్నావత్ చందర్ నాయక్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలో గల రైల్వే స్టేషన్ సమీపంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరోన బారినపడిన సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల త్వరగా కోలుకొని ప్రజాసేవలో పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి కరోనాను తరిమికొట్టడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసరం ఉంటేనే తప్ప ఇంట్లో నుంచి బయటికి రాకూడదని సూచించారు. బయటకు వచ్చినప్పుడు మాస్కులు ధరించి భౌతిక దూరాన్ని పాటించాలని కోరారు.

## హైకేర్ వైద్య సిబ్బంది ధైర్యానికి సలాం



మధిర ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: రోజుకి కరోనా కేసులు పెరిగిపోతున్న నేపధ్యంలో పక్కవారితో మాట్లాడటానికి జనం భయపడుతున్నారు..ఎంతలా అంటే మన ఇంట్లో కరోనా వచ్చిన వ్యక్తి ఉంటేనే మనమే వాళ్ళకు దూరంగా ఉంటున్నాం..అలాంటిది ఇటీవల కాలంలో మధిర,ఎర్రుపాలెం మండలాలలో కరోనా కేసులు నమోదు కావడంతో లిమధిర రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్నటువంటి హైకేర్ హాస్పిటల్లి నందు కరోనా చికిత్సా కోసం కరోనా బాధితులు వస్తున్నారు వాళ్ళని దగ్గర ఉండి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందిస్తున్న హైకేర్ డాక్టర్స్ కి ముఖ్యంగా హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు..మన కోసం ప్రాణాలన్ని సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న హైకేర్ సిబ్బందిని పేరు పేరున అభినందిస్తున్న మధిర ప్రజానీకం..ప్రతి ఒక్కరు మస్కులు ధరించి భౌతిక దూరం పాటించి మనవంతు బాధ్యతలు వహిద్దాం..

# భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బందికి ఘన సత్కారం

**పాత కొత్తగూడెం ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది అందిస్తున్న కరోనా సేవలు అపూర్వం అభినందనీయం ! భారత రత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:విశ్వవ్యాప్తంగా కరోనా ఉపద్రవం సెకండ్ వేవ్ లో ఉధృతంగా ఊహించని విధంగా విజృంభిస్తులక్షలాదిగా ప్రాణాలను హరిస్తున్న టువంటి ఈ విపత్కర పరిస్థితుల్లో ఎంతో త్యాగపూరిత విధానంతో సేవాతత్పరత తో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా యోధులుగా పనిచేస్తూ అందరికీ మార్గదర్శకంగా ఉంటూ అత్యుత్తమమైన సేవలందిస్తున్న పాత కొత్తగూడెం ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ గారైన కుమారి నిస్సి షారోన్ కోఆర్డినేటర్ పొన్నెకంటి సంజీవ రాజు మరియు వైద్య సిబ్బంది ఎంతో అభినందనీయులని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు. 24 04 2021 నాడు మద్దెల తన బృందంతో ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ కుమారి నిస్సిషారోన్ ను మరియు కరోనా యోధుడిగా పనిచేస్తున్న కోఆర్డినేటర్ పొన్నెకంటి సంజీవ రాజును బొకేలతో నో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ ప్రాణభయంతో మానవ సంబంధాలు అంతరించిపోతున్న ఈ విపత్కర పరిస్థితిలో తల్లిదండ్రులను కొడుకులు భార్యను భర్త అక్కను చెల్లె అంటరానివాళ్ళగా చూస్తున్నా ఈ తరుణంలో ఈ వైద్య సిబ్బంది అందిస్తున్న అపూర్వమైన సేవలు అందరికీ మార్గదర్శకం అని ప్రశంసించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అందరికీ పెద్ద ఎత్తున స్వీట్లు పంపిణీ చేశారు. ఈ అపురూప కార్యక్రమంలో డాక్టర్ నిస్సి షారోన్ కోఆర్డినేటర్ పొన్నెకంటి సంజీవ రాజు మద్దెల శివ కుమార్ లతో పాటు సంఘ ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు సంఘ గౌరవాధ్యక్షులులి సబ్బవరపు మధుసూదన్ చిన్ని గౌరవ సలహాదారులు కోలపూడి ధర్మరాజు సంఘలి లినాయకులు అంతోటి పాల్ ఉప సర్పంచ్ దుర్గేశ్ సెక్రటరీ నాగేందర్ బుస్సీ మూడు బాలు శ్రీను అబ్దుల్ తో పాటు వైద్యసిబ్బంది జయంతి లలిత కుమారి నాగమణిలి కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవం రోజున పురస్కారాలు ప్రధానం



జగిత్యాల, ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం రోజున బహుమతులను ప్రధానం చేశారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతి సర్పంచులు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు జిల్లా పరిషత్ కో-ఆప్టేడ్ సభ్యులు పంచాయతీ రాజ్ ఉద్యోగులం దరికీ జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సంస్థలలో మెరుగైన సేవలు అందించి ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో అధికారులు కృషిచేసి జగిత్యాల జిల్లాను మొదట స్థానంలో ఉండాలని కోరారు. తెలంగాణ సీఎం కేసీఆర్ 2021-22 ఆర్థిక సంవత్సరంనకు బడ్జెట్ నిధులు కేటాయించడం హర్షనీయమని జాతీయ పంచాయతి రాజ్ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ రాజ్ శక్తికరణ్ పురస్కార్ మండల ప్రజా పరిషత్ గా కోరుట్ల ఎంపిక కాగా ఎంపిపిని ఎంపీడీఓ ఎంపీవోలకు సర్టిఫికేట్ ను ప్రధానం చేసి ఎంపీపీ ఖాతాలో నగదును జమ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ జడ్పీ సీఈవో టి. శ్రీనాథ్ రావు జడ్పీ డిప్యూటి సీఈవో జి.సంధ్యారాణి ఎంపీపీ తోట నారాయణ వెంకట్ రావు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు ఎంపీడీఓ శ్రీనివాస్ ఎంపీవో నీరజ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న జర్నలిస్ట్ బుక్క శ్రీనివాస్ బృందం



సంగారెడ్డి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) :సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఉతర్పల్లి గ్రామానికి చెందిన డప్పు రాజ్ కుమార్ కవిత దంపతుల కుమారుడు నాని నాలుగు సంవత్సరాల క్యాన్సర్ తో బాధపడుతున్నాడని వాట్సాప్ లో వచ్చిన పోస్ట్ చూసి జిన్నారం గ్రామానికి చెందిన రిపోర్టర్ బుక్క శ్రీనివాస్ స్పందించి,నాగోల్ సిటిజెన్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి, తన వంతు సహాయంగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అదుకోగా నేడు మరోసారి నోరు లేని మూగాజీవలు తిండి లేక అలమట్టిస్తున్నాయని సోషల్ మీడియా ద్వారా తెసుకోని జిన్నారం మండల కేంద్రంలోని తన మిత్ర బృందంతో మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయం వద్ద గల గోశాలలో ఆవులకు తమ వంతు సహాయంగా ఒక ట్రాక్టర్ ఎండు గడ్డి గోమాతలకు పెట్టి తమ యొక్క భక్తి నీ మానవత్వాన్ని చాటుకున్నారు. గోశాలను చూసుకునే టటువంటి పూజారి అనారోగ్యంతో ఆస్పత్రి పాలు కావడంతో గోమాతలకు ఆహారం లేక అలమటించి పోతున్నాయని సోషల్ మీడియాలో వచ్చినటువంటి పోస్టు చూసి వారి హృదయాలు చలించిపోయి తమ వంతు సహాయంగా ఈ రోజు వాటిని సందర్శించి ఒక ట్రాక్టర్ ఎండు గడ్డిని ఇచ్చారు జిన్నారం గ్రామానికి చెందిన రిపోర్టర్ బుక్క శ్రీనివాస్, వైన్స్ యజమాని రాజేందర్రెడ్డి,బుక్క శ్రీకాంత్, బొజ్జ ఫనిభూషణ్ ,వన్గేటి నవీన్ రెడ్డి,బంగారం దుకాణం యజమాని ధర్మారం, మార్వాడి రాజేందర్ సింగ్, వీరందరు కలిసి తమ వంతు సహాయాన్ని అందచేస్తు మానవత్వాన్ని చాటుకున్నారు.

## ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు బియ్యాన్ని అందించిన ఎమ్మెల్యే



బెల్లంపల్లి మార్చి 24 ప్రజా పాలన ప్రతినిధి:ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించ బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శనివారం ప్రారంభించారు. బెల్లంపల్లి పట్టణం లోని రేషన్ షాపుల్లో స్థానిక ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సిబ్బందికి 25 కిలోల సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సందర్భంగా గత సంవత్సరం నుండి పాఠశాలలు మూతపడి సిబ్బంది ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని భావించిన ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం అందరూ హర్శిస్తున్నారని, బియ్యంతో పాటు నగదును కూడా అందించే ఏర్పాట్లు చేయాలని అని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, ఎమ్ ఈ ఓ మహేశ్వర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు హాజరైనారు.

## తాళ్ల కొత్తపేటలో బోరువెల్ ను ప్రారంభించిన జెడ్.పి.టి.సి.బి సుధారాణి రామస్వామి



వెల్గటూర్, ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలం తాళ్లకొత్తపేట గ్రామంలో వెల్గటూర్ జడ్పీటీసీ బి.సుధారాణి రామస్వామి శనివారం రోజు బోర్ వెల్ ను ప్రారంభించారు. తాళ్లకొత్తపేట గ్రామ సందర్శనలో బాగంగా స్థానిక సర్పంచ్ ద్యావనపల్లి లక్ష్మి ఎల్లయ్య మరియు ఇతర స్థానిక ప్రతినిధులు గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద బోర్ వెల్ కావాలని తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని జడ్పీటీసీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి సంక్షేమ శాఖ మంత్రి అనుమతి తో జడ్పీ ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన బోర్ వెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ కు, జడ్పీటీసీ సర్పంచ్ ద్యావనపల్లి లక్ష్మి ఎల్లయ్య, ఉప సర్పంచ్ ధర్మాజీ సతీష్, తాళ్ల కొత్తపేట టి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, హనుమాన్ దీక్షాపరులు,నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరోనాతో మృతి చెందితే అంత్యక్రియలకు ఏర్పాట్లు:మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో కరోనా బారినపడి మృతి చెందిన వారి అంత్యక్రియలకు అవసరమగు ఏర్పాట్లు మున్సిపల్ కార్పొరేషన్ నుండి చేస్తామని నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున అవసరమగు వారు ఈ 99124 28451 నెంబరును సంప్రదించగలరని మేయర్ జక్క వెంకటరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ తెలిపారు.

### డ్రైనేజ్ సమస్యపై ప్రత్యేక దృష్టి : కార్పొరేటర్ చైతన్య హరీష్

మేడిపల్లి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) :హబ్సిగూడ డివిజన్లో డ్రైనేజ్ సమస్య పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని రాంరెడ్డి నగర్లో డ్రైనేజ్ సమస్య ఉందని స్థానిక ప్రజలు కార్పొరేటర్ తెలిపారు. ఈమేరకు కార్పొరేటర్ చైతన్య హరీష్ జిహెచ్ఎంసి అధికారి ఏఈ కీర్తి మరియు వర్క్ ఇన్స్పెక్టర్ రాముతో కలిసి రాంరెడ్డి నగర్లో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. డ్రైనేజ్ పోయే నాలలో చెత్త నిండిపోవడంతో జేసిబితో నాలాలోని చెత్తను తొలగించారు. ఈ కార్య క్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, ప్రధానకార్యదర్శిలు చెల్లోజు ఎల్లాచారి, సీనియర్ నాయకులు సంజయ్, న్యాలకొండ సుమన్ రావు, పాశం ప్రవీణ్, దారం వెంకట్ గుప్తా, శివగౌడ్, దుర్గేష్, అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ కి వెళ్లాలంటే భయాందోళనలో ప్రజలు




మధిర, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:మధిర స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవడానికి వెళ్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవడానికి సెంటర్ కి వస్తున్న ప్రజలు, మరియు కరోనా నిర్ధారణ పరీక్షల కేంద్రం వస్తున్న ప్రజలు వెయిటింగ్ కోసం వేసిన టెంట్లు పక్కపక్కనే ఉండటం వలన, కోవిడ్ వ్యాక్సిన్ కోసం వచ్చిన ప్రజల్లో అనుమానం మొదలైంది ఒకే ఆసుపత్రిలో కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్, కరోనా నిర్ధారణ పరీక్షల పక్కపక్కనే నిర్వహించడం వలన ప్రజలు ఆరోగ్యరీత్యా కరోనా సోకుతుందని భయభ్రాంతులకు గురవుతున్నారు. దేశంలో కరోనా మహమ్మారి వైరస్ ఎన్నో రెట్లు పెరుగుతూ. రోజూ వేల సంఖ్యల్లో పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి, ఆస్పత్రిలో కరోనా పేషెంట్ లకు ఆక్సిజన్ కొరత ఏర్పడి మరణాల సంఖ్య కూడా పెరుగుతూ పోతుంట.ప్రజలు బయటికి వెళ్ళాలి అంటే భయ పడుతు.అవసరమైతే తప్ప బయటికి రాకుండా ఉన్నతరుణంలో "కోవిడ్ నివారణ కోసం వ్యాక్సిన్ వేయించుకోవడానికి "మధిర ప్రభుత్వ ఆస్పత్రికి వస్తున్న ప్రజల్లో "పక్కపక్కనే కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ ను...కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తుండగా" కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవడానికి బదులుగా కరోనా సోకి ఇంటికి వెళ్లి సురక్షితంగా ఉన్న తమ కుటుంబ సభ్యులకుకరోనాను అంటిస్తామని, ప్రజల్లో అనుమానం మొదలైంది. దీనివలన మధిరలో కోవిడ్ మరింత విస్తరణకు కారణమయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాక్సిన్ వేయించుకోవా డానికి ఆసుపత్రికి రావాలంటేలి లిభయపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ని "కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్, పక్కన కరోనా నిర్ధారణ పరీక్షల కేంద్రం ఉండకుండా దూరంగా నిర్వహించాలని" అని సంబంధిత అధికారులను ప్రజలు కోరుకుంటున్నారుమధిరలో పలు వార్డులలో కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్న కరోనా సోకిన వారు ఇంట్లోనే ఉండి (%ష్త్రశీఎవాఋఖుతీఖుత్అఅవ% ) తగు జాగ్రత్తలు తీసుకోకుండా జనసంచారం లో మాస్కులు కూడా ధరించకుండా తిరుగుతున్న నందున కరోనాలి లిమరింత విస్తరిస్తున్నదని, కరోనా సోకిన ఇంటి పరిసర ప్రాంతాలలో శానిటేషన్, బ్లీచింగ్ పౌడర్ ను చల్లడం వలన ప్రజలు ఆ పరిసర ప్రాంతాలకు దూరంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకొని కరోనా సోకకుండా చూసుకుంటారని, లికరోనా సోకినవారి కుటుంబ సభ్యులు బయట తిరగకుండా వారి కనీస అవసరాల కోసం వార్డుల్లో వాలంటీర్లను ఏర్పాటు చేయాలని. తగు జాగ్రత్తలు సూచనలు , అవగాహన కల్పించాలని ఆయా వార్డు కౌన్సిలర్లకు తగిన ప్రభుత్వ సిబ్బంది ని, పోలీస్ శాఖను ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విధంగాలి లిచెయ్యకుండా ఉంటే కరోనా మరింత ఎక్కువగా విస్తరించే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు

## కండక్టర్లు, డ్రైవర్లులకు ఓ ఆర్ ఎస్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

మధిర ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి: మధిర డిపోలో సిబ్బందికి డిపోమేనేజర్ యస్. దేవదానం తన సొంత ఖర్చులతో డిపో నందలి కండాక్టర్, డ్రైవర్లకు సిబ్బందికి %ూ=ూ% మరియు మజ్జిగ పాకెట్ లను పంపిణి చేసారు. ప్రస్తుత కాలంలో ఉన్న ఎండలకు ఆన్ డ్యూటీ లో ఉన్న సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగర్తలు తీసుకుంటున్నారు. కరోనా విస్తరస్తున్న ప్రస్తుత తరుణంలో 45 సంవత్సరాలు నిండిన సిబ్బందికి ముందుగానే కరోనా వాక్సిన్ వేయించారు. ప్రతి రోజు ప్రతి బస్సును శానిటైజ్ చేయిస్తూ, బస్టాండ్ నందు ప్రయాణికులకు అందుబాటులో శానిటైజర్ ఏర్పాటు చేసారు.ప్రతి రోజు ఆన్ డ్యూటీ కాండక్టర్ కు 250%ఎశ్రీ% శానిటైజర్ ను అత్యవసర ఉపయోగం కొరకు ఇస్తున్నారు బస్టాండ్ ను శానిటైజ్ చేయిస్తున్నారు.ప్రయాణికులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, మాస్క్ ధరించిన వారికే బస్సులో ప్రయాణంకు అనుమతించడం జరుగుతుందని బస్టాండ్ నందు హ్యాండ్ మైక్ ద్వారా సూచనలు చేస్తున్నారు.ఇలా కరోనా పట్ల, ఎండ తీవ్రత పట్ల తగు జాగర్తలు పాటిస్తూ, ప్రతి రోజు సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు.

## టీకా తీసుకో....కరోనాను అంతం చేయి

**కౌన్సిలర్లు రత్లావత్ చందర్ నాయక్ మల్లేపల్లి నవీన్ కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజా పాలన : 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కరోనా టీకాను తీసుకోవాలని 6వ, 32వ వార్డు కౌన్సిలర్లు రత్లావత్ చందర్ నాయక్, మల్లేపల్లి నవీన్ కుమార్ లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని రామయ్యగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిషీల్డ్ టీకాను తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనాను తరిమికొట్టడానికి టీకాను మించిన వైద్యం మరొకటి లేదని పేర్కొన్నారు. 45 సంవత్సరాలు పైబడిన వారంతా కరోనా టీకాను నిస్సంకోచంగా తీసుకోవచ్చని భరోసా కల్పించారు. మే ఒకటవ తేదీ నుండి 18 సంవత్సాలు నిండిన వారంతా టీకా తీసుకోడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. మే ఒకటవ తేదీ నుండి టీకా కోసం జన సమూహం పెరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ మాసాంతం వరకు టీకా తీసుకోని వారంతా ఆరోగ్య కేంద్రానికి వచ్చి టీకా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ను పునఃప్రారంభించుకోండి:ఈటెల



మేడిపల్లి, ఏప్రిల్24 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా బాధితులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ను పునఃప్రారంభించుకోమని ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ఈటల రాజేందర్ మేయర్ జక్క వెంకట్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో రోజురోజుకు కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా ఇంత ముందు ఉన్న కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ను పునః ప్రారంభించాలని మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు అందరూ కలిసి ఐసోలేషన్ సెంటర్ను పునః ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం మేరకు మంత్రివర్యులు చామకూర మల్లారెటడ్డి మరియు ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్, కలెక్టర్ను కలిసి ఈ విషయం పై చర్చ జరిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన వారు సోమవారం నాడు కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ను పునః ప్రారంభించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డికి ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎల్లవేళల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ కోవిడ్ నియంత్రణ తక్షణమే నిర్మూలన దిశగా కోవిడ్ ఐసోలేషన్ సెంటర్ను పునఃప్రారంభించి ప్రజలకు మనోధైర్యాన్ని ఎల్లప్పుడు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కేతావత్ సుభాష్ నాయక్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి కోవిడ్ వాక్సినేషన్ వేయాలి జిల్లా కలెక్టర్ పౌసుమి బసు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజా పాలన : అర్హులైన ప్రతి ఒక్కరికి కోడి వ్యాక్సినేషన్ వేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, అనంతగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన వాక్సినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య అధికారులతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కోవిడ్ వాక్సినేషన్ వేయాలని సూచించారు. కోవిడ్ టెస్టులు, వాక్సినేషన్ కొరకు కొరత లేదని, అన్ని ఏర్పాట్లు పక్కడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారంవాక్సినేషన్ సెంటర్లో మొత్తం 300 మందికి వాక్సినేషన్ చేయడమైనదని వైద్య సిబ్బంది తెలియజేసినారు. వికారాబాద్ పట్టణంలోని పాత ఏరియా ఆసుపత్రిలోని ల్యాబ్, ఫార్మసీ, ఓ. పి. విభాగాలను వెంటనే ఎస్ఏపి కళాశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన ఆసుపత్రికి తరలించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాదయ్య, డాక్టర్ రమ్యశ్రీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులకు బడ్జెట్లో 500 కోట్లతో ఎన్నారై పాలసీ తేవాలి - జి.డబ్ల్యూ.ఏ.సీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి సత్యం గౌడ్



వెల్గటూర్, ఏప్రిల్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) ఉన్న ఊరిలో ఉపాధి లేక బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకొని గల్ఫ్ దేశానికి వెళ్లిన వెల్గటూర్ మండలం గుల్లకోట గ్రామానికి చెందిన వనం రాజేశం ఈనెల ఆరో తేదీన గుండెపోటుతో గల్ఫ్ కార్మికుడు మృతి చెందినట్లు జగిత్యాల జిల్లా జి. డబ్ల్యూ.ఏ.సి అధ్యక్షులు గొల్లపల్లి సత్యం గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 500 కోట్లు ఎన్ఆర్ఐ పాలసీ తీసుకురావాలని ప్రత్యేకంగా బడ్జెట్ ఏర్పాటు చేసి ఇతర దేశాల్లో ఉన్నా కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విషయాన్ని గల్ఫ్ కార్మికులు అవగాహన వేదిక బేరెన్ జి.డబ్ల్యూ. ఎ.సి అధ్యక్షుడు గణేష్ సమాచారం అందించినట్లు సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ వెంటనే కంపెనీ మరియు ఎంబసీ తో మాట్లాడి ఈ నెల 16వ తేదీ నాడు వనం రాజేశం మృతదేహాన్ని ఇంటికి చేర్పించారు. కంపెనీ యజమాని తో రాజేశం కు రావలసిన ఒక లక్ష నలభై ఐదు వేల రూపాయలను తన భార్య నరసమ్మ అకౌంట్లో జమ చేయడం జరిగిందని గొల్లపల్లి సత్యం గౌడ్ తెలియజేశారు. గుల్లకోట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కార్మికులు 14 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి సత్యం గౌడ్ గుల్లకోట గౌరవ అధ్యక్షులు గర్వందుల దేవయ్య మరియు ఎమ్.డి రఫిక్, జి. డబ్ల్యూ.ఏ.సి వెల్గటూర్ మండల్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి అంజి గౌడ్, బట్టు వెంకటేష్ ,దగ్గు శ్రీను, గొల్లపల్లి సాయి బాబా,చొప్పరి బుచ్చయ్య ఇతరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాక్సిన్ కొరకు ధర్నా




మధిర, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:మధిర గవర్నమెంట్ హాస్పిటల్ లో కోవిడ్ టీకా కొరకు అనేక గ్రామాల నుంచి ఆటోలు మాట్లాడుకోని వస్తే వ్యాక్సిన్ లేక వ్యయప్రయాసలు పడుతున్నారు.. ఈ రోజు 200 వందల మంది వస్తే కేవలం 60మందికి మాత్రమే వేసి ముగిలిన వారికి లేవు అని అనగా ప్రజల కోపంతో %జూవీ% పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరిపడా టీకాలు వేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ రూరల్ కార్యదర్శి శీలం నరసింహారావు, మంద సైదులు, నాయకులు మురళీ, శ్రీరాములు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో మధిర టిఆర్ఎస్ నాయకులు



మధిర, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:మధిర పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 22 వ డివిజన్ పల్ల రోజ్ లీనా గారి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించిన మధిర పట్టణ బాధ్యులు కనుమూరి వెంకటేశ్వరరావు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.వి అప్పారావు రెండో వార్డ్ కౌన్సిలర్ ఇక్బాల్ టిఆర్ఎస్ నాయకులు ముత్తవరపు. ప్యారి గద్దల నాని శివాలయం ధర్మకర్త శ్రీనివాసరావు వినాయకుడి గుడి ధర్మకర్త కృష్ణా నాయక్ రామాలయం ధర్మకర్త ఆవులు రామకృష్ణ జె.వి రెడ్డి కొంచెం కృష్ణ 22వ డివిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపు ఖాయం.. మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నాయకులు రామచంద్రరావు

**బీజేపీ ప్రచారానికి తరలివస్తున్న రాష్ట్ర నాయకులు**



సిద్దిపేట, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:సిద్దిపేట పురపోరులో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్సీ బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రరావు ధీమా వ్యక్తం చేశారు.సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 6,21,24వ, వార్డుల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద కోట్లాది రూపాయలు ఇచ్చిందని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో అభివృద్ధి చేసుకుంటూ రాష్ట్రం పేరు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.సిద్దిపేట ప్రజలు టీఆర్ఎస్ పై పూర్తి వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు.అధికార పార్టీ ఎన్నో రకాలుగా మభ్యపెట్టిన బీజేపీ అభ్యర్థులు లొంగక అన్ని చోట్ల బరిలో ఉండటంతో దిక్కుతోచని స్థితిలో టిఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఎద్దేవా చేశారు.సిద్దిపేట మున్సిపాలిటీ లో అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని ఆరోపించారు.ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రామచంద్ర రావు విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో అభ్యర్థులు గాడిపల్లి అరుణారెడ్డి,దినేష్ పటేల్,బోయిని వినోద బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఏవైనా గెలిచేది టిఆర్ఎస్ పార్టీనే

**తెరాస పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యుడు ఎర్రన్నగారి రాజలింగారెడ్డి**



సిద్దిపేట, ఏప్రిల్ 24, ప్రజాపాలన ప్రతినిధి:సిద్దిపేట మున్సిపాలిటీ లో జరగబోయే ఎన్నికలలో టీ ఆర్ ఎస్ పార్టీ ఘన విజయంసాధిస్తుందని 43 వార్డుల కు 43 వార్డులు గెలిపించుకుని మంత్రి హరీష్ రావు కి కానుకగా ఇద్దామని ప్రతి పక్ష పార్టీలకు డిపాజిట్ లు కూడా రావని ఎన్ని కలు ఏవైనా గెలిచేది టి ఆర్ ఎస్ పార్టీనే అని టీ ఆర్ ఎస్ పార్టీ సిద్దిపేట పట్టణ కార్యవర్గ సభ్యులు ఎర్రన్నగారి రాజలింగారెడ్డి అన్నారు. సిద్దిపేట గణేశ్ నగర్ లో పార్టీ ప్రచారం లో భాగంగా ఆయన మాట్లాడుతూ ..మంత్రి హరీశ్ రావు నిరంతర కృషి, పట్టుదల తో సిద్దిపేట అభివృద్ధిలో దూసుకుపోతోందని, భవిష్యత్తు లో దేశంలోనే అగ్రగామి పట్టణం గా మారుతుందని,ఇప్పటికే పలు జాతీయ స్థాయి అవార్డులలో దేశ స్థాయిలో మారుమోగుతుందన్నారు.వేలాది మంది పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మోడల్ కాలనీ, అందమైన పట్టణ రహదారులు, పచ్చదనం, మంచినీటి వ్యవస్థ, చెత్త సేకరణ వ్యవస్థ తో పాటు ప్రజలకు నిరంతర అందుబాటుతో మంత్రి ,మున్సిపల్ కార్యవర్గం ప్రజల మనసులు చూరగోన్నారన్నారు సిద్దిపేట అభివృద్ధి చెందాలంటే ఓటర్లు మోసపోకుండా తెరాస పార్టీకి ఓటేసి గెలిపించుకుని భవిష్యత్ కు బంగారు బాట వేసుకోవాలని అన్నారు


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |

# విలవిలలాడుతున్న ధాకరే, కేజ్రీవాల్





న్యూఢిల్లీ, ఏప్రిల్ 24, :కరోనావైరస్ దేశవ్యాప్తంగా విజృంభిస్తుంది. ప్రధానంగా మహారాష్ట్ర, ఢిల్లీల్లో ఈ వైరస్ తీవ్రత ఎక్కువగా ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం కావాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కోరుతున్నా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండు చోట్ల బీజేపీయేతర ప్రభుత్వాలు ఉండటమే దీనికి కారణమంటున్నారు. ఆక్సిజన్, రెమిడెసివర్ మందుల కొరత తీవ్రంగా ఉందని పదే పదే ముఖ్యమంత్రులు విజ్ఞప్తులు చేస్తున్నా కేంద్రం నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉంది. దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరిగిపోతున్నాయి. రోజుకు మూడు లక్షల కేసులు నమోదవుతున్నాయి. అత్యధికంగా మహారాష్ట్రలో రోజుకు అరవై వేలకు పైగానే కేసులు నమోదవుతున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే చివరకు రాష్ట్రంలో లాక్ డౌన్ విధించారు. మహారాష్ట్ర ఆర్థికంగా విలవిలలాడుతున్నా కేంద్రం నుంచి సహకారం లభించడం లేదని ఉద్ధవ్ థాక్రే ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి కేంద్రం నుంచి సహకారం లేదన్న అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతుంది. దీనిని అస్థిర పర్చేందుకు ప్రయత్నించి బీజేపీ విఫలమయింది. అయితే పాలనాపరంగా ఇబ్బంది పెట్టాలన్న యోచనతోనే కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. కనీసం తమకు కావాల్సిన వైద్య సదుపాయాలను కల్పించడం కోసం కూడా కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని ఆయన తీవ్రంగా ఆరోపిస్తున్నారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అంతే. ఢిల్లీలో కూడా కేసుల విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో కేజ్రీవాల్ కూడా లాక్ డౌన్ విధించారు. ఆక్సిజన్ కొరత, పడకల కొరత ఉందని చెబుతున్నా కేంద్రం నుంచి సహకారం లేదని కేజ్రీవాల్ విమర్శిస్తున్నారు. ఇద్దరు తమ మాట కాదని లాక్ డౌన్ విధించినందుకే కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం కొరవడిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## బెంగాల్ లో హంగ్ అవకాశాలు

కోల్ కత్తా, ఏప్రిల్ 24, :శ్చిమ బెంగాల్ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా సాగుతున్నాయి. దశల వారీ పోలింగ్ తో నేతల మధ్య మాటల యుద్ధం కూడా పెరుగుతుంది. అయితే మహారాష్ట్ర తరహాలో పశ్చిమ బెంగాల్ లోనూ తాము కింగ్ మేకర్ అవుతామని కాంగ్రెస్, వామపక్షాలు భావిస్తున్నాయి. ఖచ్చితంగా ఎన్నికల ఫలితాల అనంతరం తమ అవసరం ఇతర పార్టీలకు ఏర్పడుతుందన్న విశ్వాసంలో కాంగ్రెస్, కమ్యునిస్టు పార్టీలున్నాయి. పశ్చిమ బెంగాల్ లో ఒకప్పుడు కమ్యునిస్టులు దశాబ్దకాలం ఏలారు. ఇప్పటికీ బలమైన ఓటు బ్యాంకు ఉంది. మమత బెనర్జీ దెబ్బకు పదేళ్ల నుంచి క్యాడర్ చెల్లాచెదురయింది. అయితే ఇప్పుడిప్పుడే మళ్లీ క్యాడర్ లో ఉత్సాహం కన్పిస్తుంది. బీజేపీ బలపడటం ఇష్టం లేని క్యాడర్ కమ్యునిస్టులకు మద్దతుగా నిలిచేందుకు పోరాటం చేస్తున్నా?. దీనికితోడు ఐఎస్ఎఫ్ తో జట్టు కట్టడం తమకు లాభిస్తుందని వామపక్షాలు భావిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ లో వామపక్ష పార్టీలు 171 సీట్లలో పోటీ ?స్తున్నాయి. కాంగ్రెస్ 91 స్థానాల్లో బరిలోకి దిగింది. ఇక మతతత్వ పార్టీగా ముద్రపడిన ఇండియన్ సెక్యురల్ ఫ్రంట్ 26 సీట్లలో పోటీ చేస్తుంది. ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ను ముస్లిం మతపెద్ద అబ్బాస్ సిద్ధిఖీ స్థాపించారు. దీంతో ముస్లిం సామాజికవర్గం ఓట్లు ఈ కూటమికి పడతాయని పెద్ద ఆశలు పెట్టుకున్నాయి. గతంలో ముస్లింలు అత్యధికంగా తృణమూల్ కాంగ్రెస్ కు మద్దతిచ్చేవారుఈసారి ఖచ్చితంగా తమవైపై నిలుస్తారని కాంగ్రెస్ కూటమి విశ్వసిస్తుంది.

# ట్రంప్ తరహాలో మోడీ



న్యూఢిల్లీ, ఏప్రిల్ 24, :కరోనా మహమ్మారి తొలిదశలో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహరించిన తరహాలోనే ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బాగా వినపడుతున్నాయి. రాష్ట్రాలకు ఎలాంటి అధికారాలు ఇవ్వకుండా పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం కరోనాపై పెత్తనం చేయడం, ఆర్థిక భారాన్ని రాష్ట్రాలపై మోపడాన్ని విపక్షాలు తప్పుపడుతున్నాయి. ఇప్పటికే అనేక రాష్ట్రాలుమోదీ ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ కూడా అమెరికాలో నాటి గవర్నర్లకు ఎలాంటి అధికారాలు ఇవ్వలేదు. కరోనా మరణాలు, కేసులు తీవ్రమవుతున్నా గవర్నర్ లు లాక్ డౌన్ పెట్టాలని సిఫార్సు చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. అదే తరహాలో మోదీ కూడా లాక్ డౌన్ చివరి అస్త్రమని చెబుతున్నారు. ఆర్థిక పరిస్థితి దెబ్బతినకుండా ఉండేందుకు ప్రజలనే చైతన్య వంతులనుచేయాలని కబుర్లు చెబుతున్నారు. దీనికి తోడు కోవిడ్ వ్యాక్సిన్ భారం కూడా రాష్ట్రాలపై మోదీ మోపారు. నిజానికి తొలి దశలో రాష్ట్రాలకు మోదీ అండగా నిలిచారు. వివిధ ప్యాకేజీలను ప్రకటించారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని భావించి ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. పూర్తి స్థాయిలో రాష్ట్రాలకు అవి ఊరట కల్గించకపోయినా మూడు నెలల పాటు రాష్ట్రాలు నెట్టుకొచ్చాయి. అప్పులు చేసి మరీ తమ పాలనను సాగించాయి. కానీ సెకండ్ వేవ్ ఉధృతమవుతున్న దశలో మోదీ పూర్తిగా రాష్ట్రాలను గాలికి వదిలేశారంటున్నారు. పీఎం కేర్ ఫండ్స్ కు పెద్దయెత్తున తొలి దశలో విరాళాలు వచ్చాయి. వాటిని కోవిడ్ వ్యాక్సిన్ కోసం వినియోగించాలని అనేక రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ మోదీ మాత్రం అవేమీ పట్టించుకోవడం లేదు. కరోనా నియంత్రణ, వ్యాక్సినేషన్ బాధ్యతను రాష్ట్రాలపైనే మోపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావడంతో మోదీ పూర్తిగా నియంతృత్వ ధోరణిని వ్యవహరిస్తున్నారన్న విమర్శలు విన్పిస్తున్నాయి. అదే పద్ధతి కొనసాగిస్తే అమెరికాలో ట్రంప్ కు పట్టిన గతే మోదీకి పడుతుందని విపక్షాలు హెచ్చరిస్తున్నాయి.

# ఒక్కొక్కరు దూరమవుతున్నారు

అగర్తలా, ఏప్రిల్ 24, :భారతీయ జనతా పార్టీకి భవిష్యత్ అంతా గడ్డుకాలంగానే కన్పిస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఏ వర్గాన్ని సంతృప్తిపర్చకపోగా తీవ్ర అసంతృప్తిని మిగులుస్తున్నాయి. దేశ వ్యాప్తంగా బీజేపీ వ్యతిరేకత కన్పిస్తుందంటున్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. ఇక రాష్ట్రాల్లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుజరాత్ లో మినహా బీజేపీ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. దీనికి ప్రధాన కారణం మోదీ తీసుకుంటున్న మొండి నిర్ణయాలేనని చెబుతున్నారు. కరోనా కష్టకాలంలోనూ ఉపాధి లేక అవస్థలు పడ్డారు. వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అయినా ఏమాత్రం మోదీ ప్రభుత్వానికి కనికరం లేదు. పెట్రోల్ ధరలు పెంచడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. ఎరువుల ధరలు పెరగడం కూడా భవిష?యత్ లో ధాన్యం ధర పెరుగుదలకు కారణమవుతుందంటున్నారు. రైతుల నుంచి ఉద్యోగ, కార్మిక వర్గాలేవీ మోదీ ప్రభుత్వానికి సానుకూలంగా లేవు. ఇటీవల జరిగిన పంజాబ్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ చావుదెబ్బ తినింది. కానీ మోదీ ప్రభుత్వం ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నా వారిని పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తుండటంతో కార్మిక, ఉద్యోగ సంఘాలు మోదీ ప్రభుత్వంపై మండి పడుతున్నాయి. ఇటీవల త్రిపుర గిరిజన మండలి ఎన్నికల్లోనూ బీజేపీ కూటమి దెబ్బతినింది. త్రిపురలో అధికారంలో ఉన్నప్పటికీ గిరిజన మండలి ఎన్నికల్లో ఆధిక్యత సాధించలేకపోయింది. 2018 ఎన్నికల్లో 18 నియోజకవర్గాల్లో బీజేపీ కూటమి విజయం సాధించింది. కానీ ఈసారి పట్టును నిలుపుకోలేకపోయింది. దీనికి ప్రధాన కారణం మోదీ ప్రభుత్వ నిర్ణయాలేనంటున్నారు. అన్ని వర్గాలు క్రమంగా కమలం పార్టీకి దూరమవుతున్నాయనడానికి ఇదే నిదర్శనం.

# ఆరోగ్యంతో వ్యాపారం....


కరోనా కాటేస్తోంది. దేశ పౌరుడికి సంక్షోభ కాలంలో కనీస మద్దతు లభించదు. ఆస్పత్రిలో బెడ్ దొరకదు.. ఊపిరి ఆడకపోతే ఆక్సిజన్ అందదు.. చివరికి ప్రాణాలు నిలబెట్టుకోవడానికి ఓ టీకా కూడా దొరకదు. ప్రజలందరూ ఎవరి ఖర్మను వారు అనుభవించాల్సిందే. 130 కోట్ల మంది ప్రజలు భయంతో బతుకుతున్నారు. రాత్రి పడకుంటే మళ్లీ లేస్తామా లేదా అన్నంత భయంతో బతుకుతున్నారు. అయితే ఈ భయాల్లోనూ రకాలున్నాయి. ఓ పది శాతం మందికి ధీమా ఉంది. ప్రజల సొమ్ములతో కట్టిన ఆస్పత్రులు? అత్యాధునిక వైద్య సౌకర్యాలు తమకు అందుబాటులో ఉంటాయని వారందరికీ ధీమా ఉంది. కనీసం డబ్బులతో అయినా చావకుండా బతకుతామని చాలా మందికి ధైర్యం ఉంది. కానీ.. తొంభై శాంత మంది ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. ఈ పరిస్థితికి కారణం ఎవరు..?. దేశంలో వైరస్ ఇప్పుడు నలుమూలలా పాకిపోయింది. ఎంతగా అంటే.. చాలా ప్రాంతాల్లో పాజిటివిటీ రేట్ యాభై శాతం ఉంది. అంటే సగానికి సగం మంది వైరస్ బారిన పడ్డారు. ఇంత దారుణమైన పరిస్థితి ఎందుకొచ్చింది. కరోనా వైరస్‌ను తొక్కేశామని.. ప్రపంచానికే ఆదర్శంగా నిలిచామని స్వకుచమర్ధనం చేసుకున్న పాలకులు ఇప్పుడు.. కూడా అదే పని చేస్తున్నారు కానీ.. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించడానికి సిద్ధపడటం లేదు. నిప్పుల మీద దుప్పటి కప్పినట్లుగా? వైరస్ ప్రభావాన్ని నిపుణులు చెబుతున్నా? పట్టించుకోకుండా.. నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. దాని ఫలితమే ఇప్పటి పరిస్థితి. దేశంపై పెను ప్రళయంలా విరుచుకుపడిన వైరస్ ఇప్పుడు స్మశానాలను ఇరవై నాలుగు గంటలూ పని చేసేలా చేస్తోంది. ఆస్పత్రుల్లో ఖాళీ లేకుండా చేస్తోంది. మొదటి విడత వైరస్ విజృంభణను పాలకులు ఓ సంక్షోభంలా చూడలేదు. ఓ అవకాశంలా చూశారు. ఆ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో.. వైరస్‌ను కట్టడి చేయలేకపోయారు. కానీ తొక్కి పెట్టారు. ప్రజల్ని మభ్య పెట్టారు. వైరస్ అంతమయిందనే భ్రమను కల్పించారు. చివరికి లాక్ డౌన్‌ను కూడా వ్యాపారం.. రాజకీయం చేసేశారు. లాక్‌డౌన్ అనేది ప్రజలకు కష్టమేమో కానీ.. పాలకులకు మాత్రం? ఆదాయవనరులా మారింది. లాక్ డౌన్ తర్వాత జీఎస్టీ పన్నుల ఆదాయం రూ. లక్షా ఇరవై ఐదు వేల కోట్లకుపెరిగింది. ఎలా పెరిగింది. దేశంలో పేదల కుటుంబాల సంఖ్య పదమూడు కోట్లకు పెరిగింది. మధ్య తరగతి నుంచి పేదల స్థాయికి ఐదు కోట్ల కుటుంబాలు పడిపోయాయి. దేశంలో ఒకరిద్దరు కార్పొరేట్లు తప్ప అందరూ నష్టపోయారు. మరి ప్రభుత్వానికి ఆదాయం ఎలా పెరిగింది..? కరోనా బూచి చూపి వడ్డించిన పన్నులతో పెరిగింది. లాక్‌డౌన్ దెబ్బకు? సర్వం కోల్పోయిన జనం కొన్ని లక్షల మంది ఉన్నారు. కానీ ఆ సమయంలో మరోసారి ఇలాంటి మహమ్మారి వస్తే ఎలా ఎదుర్కోవాలన్న ఆలోచన చేయలేదు. దేశంలో వైద్య మౌలిక సదుపాయాలు పెంచడానికి పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అనుభవాలు నేర్పిన పాఠంతో ప్రజలకు భరోసా ఇద్దామనే ప్రయత్నం చేయలేదు. కరోనా మొదటి వేవ్ వచ్చినప్పుడు కనీసం శానిటైజర్ కూడా లభించేది కాదని ఇప్పుడు? శానిటైజర్లు, మాస్కులు? పీపీఈ కిట్లు అన్నీ.. సొంతంగా ఉత్పత్తి చేసుకుంటున్నామని కొంత మంది సోకాల్డ్ దేశభక్తులు ప్రచారం చేసుకుంటూ ఉంటారు. ఇలాంటివి మంచివే.. కానీ.. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు ఎందుకు పెంచలేదు..? మహమ్మారి మళ్లీ విరుచుకుపడే ప్రమాదం ఉందన్న ఆలోచన ఎందుకు చేయలేదు..? అన్నది ఎవరికీ అర్థం కాని విషయం. ఏడాదిలో కరోనాను ఎదుర్కొనేందుకు ఏం చేశారు..? కరోనా సాకు చెప్పి? కేంద్రం.. రాష్ట్రాలు వందల కోట్ల విరాళాలు వసూలు చేశాయి. అంతకు మించి.. కొన్ని లక్షల కోట్ల అప్పు చేశాయి. అంతే కాదు.. ప్రజల ఆదాయం పడిపోయిందని.. ధరలు పెరుగుతాయని తెలిసి కూడా.. పెట్రో పన్నులు బాదేశారు. ఇదంతా ప్రజల కోసమేనని చెప్పారు. కానీ? ఆ సొమ్ములతో కనీసం ఒక్క వెంటిలేటర్ అయినా కొనుగోలు చేశారా అన్నది ఇప్పుడు ప్రశ్న. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంలో భారత్ రెండోది. జీవన శైలి కూడా భిన్నం. భారత్ లాంటి చోట్ల కరోనా వ్యాప్తి అంటూ జరిగితే? కట్టడి చేయడం అసాధ్యమని.. నిపుణులు చెప్పాల్సిన పని లేదు. కామన్‌సెన్స్ ఉన్న వారు అంచనా వేస్తారు. మరి పాలకులు ఎందుకు అంచనా వేయలేకపోయారు..? . ఇప్పుడు ఆక్సిజన్ లేక ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబాలకు ఎవరు సమాధానం చెబుతారు..? వైద్యం అందక ఆస్పత్రి మెట్ల మీదనో? ఫుట్ పాత్‌ల మీదనో చనిపోతున్న వారి దుస్థితికి బాధ్యత ఎవరు తీసుకుంటారు..? అటు వైరస్ భయంతో.. ఇటు కాలే కడుపు భయంతో నలిగిపోతున్న మధ్య తరగతి ప్రజలకు ఎవరు ధైర్యం చెబుతారు?? ఆలికి అన్నంపెట్టి, ఊరికి ఉపకారం చేసినట్లు ప్రచారం చేసుకోవడమే కాదు.. ప్రజలకు చెందాల్సిన.. దక్కాల్సిన ప్రయోజనాలను కూడా ప్రచారం కూడా వాడేసుకున్న పాలకులు ఇప్పుడు కళ్ల ముందు కనిపిస్తున్నారు. ఏ దేశం అయినా ముందుగా సొంత ప్రజల గురించి ఆలోచిస్తుంది. ఆమెరికా అయినా ఆఫ్రికా అయినా అదే చేస్తుంది. ఎందుకంటే? ఆ దేశ పౌరులు బాగుంటేనే దేశం బాగుంటుంది. అందుకే అమెరికా.. తమ దేశ పౌరుల కోసమే .. యుద్ధ ప్రాతిపదికన వ్యాక్సిన్ వేస్తోంది. పెద్దన్న పాత్ర పోషిస్తున్నప్పటికీ? వాళ్ల ప్రజలకు ఆపేసి.. ఇతర దేశాలకు పంపలేదు. కానీ ఇండియా లాంటి దేశం? టీకాలను ఇతర దేశాలకు పంపిణీ చేసింది. రెండు డోసులు టీకాలు వేసుకున్న భారతీయులు.. పట్టుమని రెండు కోట్ల మంది కూడా లేరంటే అది పాలకులు ప్రజలపై చూపిస్తున్న వివక్ష కాదా..? అదే సమయంలో.. విదేశాలకు పదిహేను కోట్లకుపైగా టీకా డోస్‌లు అమ్మకానికి పెట్టారు. కొన్ని ప్రచారం కోసం ఉచితంగా పంపించారు. కెనడాలాంటి దేశాల్లో టీకాలు ఇచ్చినందుకు ఫ్లెక్సీలు పెట్టారంటూ ప్రచారం చేసుకున్నారు. అది మంచిదే .. మరిఇండియాలో అదే టీకాల్లేక



విలవిల్లాడుతున్న జనం కళ్ల ముందు కనిపిస్తున్నారు. మరి ఇక్కడేం ఫ్లెక్సీలు పెట్టాలి..?. ఏ దేశ ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారో? వారికి చేస్తున్న సాయం పిసరంత. అయినప్పటికీ.. తాము ఎంతో చేస్తున్నామని చెప్పుకుంటూ? వారికి తీరని అన్యాయం చేస్తున్నారు. అది టీకా విషయంలోనూ మరోసారి బయటపడింది. కనీసం ఇప్పుడు టీకాలను కూడా ప్రజలకు ఉచితంగా ఇచ్చే ఆలోచన చేయడం లేదు. నలభై ఐదేళ్లు పైబడిన వారికి ఒక్క డోస్ టీకా వేసి.. రెండో డోస్ కోసం ముప్పుతిప్పలు పెడుతున్న ప్రభుత్వం వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అందరూ కొనుక్కోవాలని తేల్చేసింది. ధర కూడా.. రూ. ఆరు వందలకుపైగానే నిర్ణయించింది. అంటే ఆది నష్టం.. అంత్య నష్టం మొత్తం ప్రజలకే. మధ్యలో పాలకులకు నిలువుదోపిడీలు సమర్పించుకోవాల్సిం?. దాహమేసినప్పుడు బావి తవ్వుకునే ప్రయత్నాలు..! కరోనా సెకండ్ వేవ్ వస్తుందని? బ్రిటన్‌లో మ్యూటేషన్ల కలకలం బయలుదేరినప్పుడే అందరూ అంచనా వేశారు. కానీ భారత ప్రభుత్వం మాత్రం కనీసం జాగ్రత్తలు తీసుకోలేదు. యుద్ధ ప్రాతిపదికన ప్రజలందరికీ టీకాలు వేయాల్సిన జాగ్రత్తలు తీసుకోలేదు. ప్రాణాలకు మీదకు వస్తే కాపాడే ఆక్సిజన్‌ను రిజర్వ్ చేసుకోవాలను కోలేదు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టలేదు. ఆశ్చర్యమనిపించవచ్చు కానీ.. టీకాలే కాదు.. ఆక్సిజన్‌ను కూడా.. భారత్ కరోనా ఏడాది రెట్టింపు ఎగుమతి చేసింది. కానీ భారత ప్రజలకు రిజర్వ్ చేయలేదు. ఫలితంగా ఇప్పుడు ఆక్సిజన్ సంక్షోభం ఏర్పడింది. పారిశ్రామిక అవసరాలకు పంపిణీ నిలిపివేసి.. ప్రజలకు ప్రాణవాయువు అందించాల్సి వచ్చింది. రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణం అవుతోంది. ఇంతా చేసి.. ఇప్పుడు? విదేశీ వ్యాక్సిన్లకు పర్మిషన్ ఇస్తాం.. టాక్సుల్లేకుండా చేస్తామని కబుర్లు చెబుతున్నారు. కానీ అవి అందుబాటులోకి వచ్చేదెప్పుడు..? వాటిని రెండు డోసులు తీసుకుని ప్రజలు రక్షణ పొందేది ఎప్పుడు..? కరోనా కట్టడిలో ప్రపంచం అంతా ఇండియా వైపు చూస్తుందని? ఢిల్లీ పాలకులు.. మావైపు చూస్తోందని రాష్ట్రాల పాలకులు? ఓ రేంజ్‌లో డప్పు కొట్టారు. ఇప్పుడు పరిస్థితి పనిగలవాడు పందిరేస్తే పిచ్చుకలు వాలగానే పడిపోయినట్లుగా అయింది. ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూస్తోంది. రాష్ట్రాల వైపుచూస్తున్నారు. మహమ్మారిని ఇంతతేలిగ్గా తీసుకుని ప్రజలను వైరస్‌కు వదిలేశారేమిటా అని చూస్తున్నారు. సెకండ్ వేవ్ వస్తుందని? వైద్య నిపుణులందరూ హెచ్చరిస్తున్నా.. రానే రాదన్నట్లుగా.. విదేశాలకు ఆక్సిజన్, టీకాలు అమ్మేసిన వైనాన్ని కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. ప్రపంచంలోని ఏ దేశ పాలకులు ఆలోచన చేయని విధంగా ప్రజలకు వేసే టీకాలకు ఖరీదు కడుతున్న వైనం చెప్పుకుంటున్నారు. దేశ ప్రజలకు నీతులు చెప్పడానికి పాలకులు చాలా ముందు ఉంటారు. లేకపోతే లాక్‌డౌన్ విధించాల్సి వస్తుందని టీవీ తెర మీదకు వచ్చి గడునుగానే హెచ్చరికలు చేస్తుంటారు. కానీ.. ప్రజలు బయటకు రాకుండా.. జీవితాల్ని గడపలేనంతగా దేశాన్ని ఇంకా అభివృద్ధి చేయలేదని మాత్రం గుర్తించలేరు. ఇంట్లో ఉండి.. సంపాదించుకునేంత స్థాయిలో దేశ ప్రజల్లో రెండు, మూడు శాతం కూడా ఎదగలేదని ఆలోచించరు.



# వకీల్ సాబ్ రాగానే జనసేనను మరిచారు!



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించి రాజకీయాల్లో కొనసాగుతున్న సంగతి తెలిసినదే. రాజకీయాలకు అవసరం మేర ప్రాధాన్యతనిస్తూనే సినిమాల్లో కథానాయకుడిగా కొనసాగుతున్నారు. తాను ఇకపై పూర్తిగా రాజకీయాల్లోనే కొనసాగుతానని ప్రకటించినా పార్టీని కాపాడుకోవడం కోసం తిరిగి సినిమాల్లో నటించి ఆర్జించాల్సి వస్తోందని తెలిపారు. దానికోసమే వరసగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేశారు. భారీ పారితోషికాలు అందుకుని దానిని పార్టీ ఫండ్ కోసం జమ చేస్తున్నారు. పవన్ ఆలోచనను అభిమానులు అర్థం చేసుకున్నారు. ఇటీవలే పవన్ కంబ్యాక్ మూవీ వకీల్ సాబ్ రిలీజైంది. ఆ సినిమాని బ్లాక్ బస్టర్ హిట్ చేసేందుకు పవన్ అభిమానులు ఇంతటి క్రైసిస్ లోనూ థియేటర్లకు వచ్చారు. తమ ఫేవరెట్ సినిమాని బ్లాక్ బస్టర్ చేసి పవనిజం అంటే ఏమిటో మరోమారు చూపించారు. ఇకపైనా పవన్ నటిస్తున్న భారీ సినిమాలు రిలీజ్ కి రానున్నాయి. వాటిని బ్లాక్ బస్టర్లుగా మలిచేందుకు అభిమానులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇక పవన్ ఒకసారి ముఖానికి రంగేసుకుని ఇటు రాగానే అందరి దృష్టి ఇటువైపే ఉంది. వకీల్ సాబ్ రాగానే జనసేనని అంతా మర్చిపోయారని ఇండస్ట్రీలో హాట్ కామెంట్స్ వినిపిస్తున్నాయి. కరోనా కల్లోలంలోనూ వకీల్ సాబ్ జనాల్ని థియేటర్లకు రప్పించిందంటే అది పవర్ స్టార్ మానియా. అందుకే అతడు రాజకీయాల్లో ఉన్నా సినిమాల్లో కొనసాగాలని కోరుకుంటున్నారు అభిమానులు. జనసేనను ముందుకు నడిపిస్తూనే సినిమాల్లోనూ నటించాలని పవన్ బలంగా నిర్ణయించుకున్నారు. పవన్ తదుపరి క్రిష్ దర్శకత్వంలోని హరిహర వీరమల్లు చిత్రంలో నటిస్తున్నారు. దీంతో పాటు సురేందర్ రెడ్డి- హరీష్ శంకర్ సహా ఇతర దర్శకులతోనూ సినిమాలు చేయనున్నారు.

# క్రియేటివ్ డైరెక్టర్ తో దగ్గుబాటి వారసుడి లాంఛింగ్..?



ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబు పెద్ద కొడుకు రానా హీరోగా ఇండస్ట్రీలో అడుగుపెట్టి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇదే క్రమంలో సురేష్ బాబు చిన్న కొడుకు అభిరామ్ ని హీరోగా లాంఛ్ చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. అప్పట్లో సీనియర్ దర్శకుడు వంశీ చేతుల మీదుగా దగ్గుబాటి వారసుడిని పరిచయం చేయబోతున్నారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత 'పెళ్లి చూపులు' డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తో అభిరామ్ లాంచింగ్ ఉంటుందని టాక్ నడిచింది. అలానే విభిన్న చిత్రాల దర్శకుడు రవిబాబుతో అభిరామ్ డెబ్యూ మూవీ చేస్తారని రూమర్స్ వచ్చాయి. అయితే ఇంతవరకు నటవారసుడి ఎంట్రీపై సరైన క్లారిటీ రాలేదు. ఈ నేపథ్యంలో రానా తమ్ముడు అభిరామ్ లాంఛింగ్ కి అంతా సెట్ అయిపోయిందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. క్రియేటివ్ డైరెక్టర్ తేజ చేతుల మీదుగా అభిరామ్ ని ఇంట్రడ్యూస్ చేయబోతున్నారని రామానాయుడు స్టూడియో వర్గాలు చెబుతున్నాయి. వర్సటైల్ దర్శకుడు తేజ ఇప్పటివరకు ఉదయ్ కిరణ్ - నితిన్ - సదా - అనిత - రీమాసేన్ - ఆది పినిశెట్టి - నవదీప్ - ప్రిన్స్ వంటి ఎందరినో ఇండస్ట్రీకి పరిచయం చేశాడు. అలానే సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో రానా దగ్గుబాటి హీరోగా 'నేనే రాజు నేనే మంత్రి' వంటి సక్సెస్ ఫుల్ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఈ క్రమంలో తేజ ఇప్పుడు సురేశ్ బాబు చిన్న కొడుకుని హీరోగా లాంచ్ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇందులో నిజానిజాలు తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.

# ఒక్క సినిమాతో హైట్ బ్యూటీకి చేతినిండా పనులు..!



'జాతిరత్నాలు' సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా అడుగుపెట్టింది పొడుగుకాళ్ళ సుందరి ఫరియా అబ్దుల్లా. 'చిట్టి' పాత్రలో నటించిన ఈ బ్యూటీ తన స్క్రీన్ ప్రెజన్స్ - క్యూట్ ఎక్స్ ప్రెషన్ తో తొలి సినిమాతోనే కుర్రకారుని తనవైపు తిప్పుకుంది. ఈ సినిమా రిలీజ్ అవ్వకముందే తన హైట్ తో 'ఈవిడేంటి.. నా కంటే పొడుగుంది' అని యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ను ఆశ్చర్యపరిచి ఒక్కసారిగా ఫేమస్ అయిపోయింది. ఇక ఫస్ట్ మూవీతోనే భారీ సక్సెస్ అందుకున్న ఫరియా.. ఇప్పుడు ఫిలిం సర్కిల్స్ లో హాట్ టాపిక్ గా మారిపోయింది. హైదరాబాద్ కు చెందిన తెలుగమ్మాయి అయిన ఫారియా దాదాపు ఏడేళ్లు థియేటర్ ఆర్టిస్ట్ గా వర్క్ చేసి 'నక్షత్ర' అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఈ క్రమంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ దృష్టిలో పడి 'జాతిరత్నాలు' సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఈ సినిమా విజయంతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. ఇప్పటికే పలు పెద్ద నిర్మాణ సంస్థలు అమ్మడితో సంప్రదింపులు జరుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఒక్క సినిమా దెబ్బకి ఈ బ్యూటీకి ఇప్పుడు చేతి నిండా పనులు వచ్చి పడుతున్నాయని తెలుస్తోంది. కరోనా టైమ్ లో కూడా షాప్ ఓపెనింగ్స్ అంటూ ఫరియా బిజీబిజీగా గడుపుతోంది. ఒక్కో షాప్ ఓపెనింగ్ కి దాదాపుగా 15 లక్షల వరకు ఈ బ్యూటీ ఛార్జ్ చేస్తోందని టాలీవుడ్ కాస్టింగ్ ఏజెంట్స్ చెబుతున్నారు. ప్రస్తుతానికి తదుపరి ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రాకున్నా ఇప్పుడు ఇండస్ట్రీలో ఫరియాకి ఫుల్ క్రేజ్ ఉందనే విషయం వాస్తవం. ఈ హైట్ బ్యూటీకి సరైన సినిమాలు రెండు పడితే టాలీవుడ్ లో పాగా వేసే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ముద్దుగుమ్మకు ఎలాంటి ఆఫర్స్ వస్తాయో చూద్దాం.

## ఆరేంజ్ రంగులో నారింజ పండులా ఊరిస్తోందిగా.. వయ్యారి!




టాలీవుడ్ ప్రేక్షకులకు నోరా ఫతేహి అంటే బాగానే సుపరిచితం. ఎందుకంటే టాలీవుడ్ లో చాలా స్పెషల్ నెంబర్స్ లో ఐటమ్ భామగా ఓ రేంజిలో క్రేజ్ దక్కించుకుంది. తెలుగులో టెంపర్ సినిమాతో మొదలైన నోరా ప్రస్థానం.. ఆ తర్వాత బాహుబలిలో మనోహరి ఊపిరిలో నెమలి కిక్-2లో టైటిల్ సాంగ్ ఇలా చాలా సినిమాల్లో ఐటమ్ సాంగ్స్ చేసి అదిరిపోయే ఫేమ్ సొంతం చేసుకుంది. కేవలం తెలుగు మాత్రమే కాదు. బాలీవుడ్ ఇండస్ట్రీలో కూడా నోరా తన వయ్యారాలతో సత్తా చాటుతోంది. ఈ అందమైన మొరాకో సుందరి.. అటు ప్రైవేట్ ఆల్బమ్స్ తో పాటు బాలీవుడ్ మూవీస్ స్పెషల్ సాంగ్స్ ఇలా దొరికిన ప్రతి అవకాశాన్ని బాగానే చేజిక్కించుకుంటుంది. ఇటీవలే 'చోడ్ దేంగే' అనే ప్రైవేట్ ఆల్బమ్ లో ఆడిపాడిన నోరా.. సోషల్ మీడియాలో ఎంత యాక్టీవ్ అనేది అందరికి తెలిసిందే. నిజానికి సోషల్ మీడియాను ఎలా వాడుకోవాలో అమ్మడికి బాగా తెలుసు. అందుకే దాదాపు రెండు కోట్లకు పైగా ఫాలోయింగ్ వెనకేసుకుంది. తాజాగా ఈ వయ్యారి ఇన్స్టాగ్రామ్ వేదికగా న్యూ ఫోటోస్ షేర్ చేసింది. ఈ ఫోటోలలో అమ్మడు ఆరేంజ్ కలర్ స్టైలిష్ హార్ గ్లాస్ ఫిగర్ తో మోడరన్ డ్రెస్సులో పర్ఫెక్ట్ గా మురిపిస్తుందని చెప్పవచ్చు. ఆరెంజ్ స్లీవ్ డ్రెస్సులో పర్ఫెక్ట్ శరీరాకృతితో అమ్మడు నేటిజన్లను అభిమానులను ఆకట్టుకుంటుంది. ఆ నారింజ రంగు దుస్తులలో నారింజ పండులాంటి నోరా అందం రెట్టింపు అవుతోంది. ప్రస్తుతం అమ్మడు "భుజ్ : ది ప్రైడ్ ఆఫ్ ఇండియా" అనే సినిమాలో నటిస్తోంది.



## 11ఏళ్ల తర్వాత ఎన్టీఆర్ హీరోయిన్ రీఎంట్రీ..!

టాలీవుడ్ ఇండస్ట్రీలో టాలెంటెడ్ హీరోయిన్స్ ఎంతమంది ఉన్నా యాక్టింగ్ తో పాటు వేరే టాలెంట్ ప్రూవ్ చేసుకునేవారు చాలా తక్కువ. కానీ వేరే భాష నుండి వచ్చి టాలీవుడ్ ఇండస్ట్రీలో పదేళ్లక్రితమే చక్రం తిప్పిన హీరోయిన్ మమత మోహన్ దాస్. తెలుగు ఇండస్ట్రీకి ఈ భామ హీరోయిన్ కంటే ముందు సింగర్ గా పరిచయమైంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన రాఖీ సినిమా టైటిల్ సాంగ్ పాడిన మమత.. అదే ఎన్టీఆర్ నటించిన యమదొంగ సినిమాతో యాక్ట్రెస్ గా కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత ఆకలేస్తే అన్నం పెడతా.. అంటూ మెగాస్టార్ సినిమాలో కూడా సూపర్ హిట్ స్పెషల్ సాంగ్ పాడింది. తెలుగులో సింగర్ గా సక్సెస్ అయింది కానీ నటిగా సక్సెస్ కాలేకపోయింది. తెలుగులో యమదొంగ తర్వాత వెంకీతో చింతకాయల రవి కింగ్ నాగ్ తో కేడి సినిమాలు చేసింది కానీ ఏ సినిమా కూడా పెద్దగా గుర్తింపు తీసుకురాలేదు. ఆ తర్వాత అమ్మడు మళ్లీ తెలుగులో కనిపించలేదు. అదిగాక ఆమె లైఫ్ లోనే పెద్ద ప్రమాదాన్ని జయించింది. అదే క్యాన్సర్. అనంతరం మళ్లీ సినిమాలు ప్రారంభించింది. కానీ ఈసారి తమిళ మలయాళం వరకే అంకితమైంది. అయితే ఇప్పుడు మళ్లీ మమత తెలుగులో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం మమత 'లాల్ భాగ్' అనే త్రిభాషా చిత్రంలో నటిస్తుంది. ప్రశాంత్ మురలీ పద్మనాభన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా తెలుగు తమిళ మలయాళం భాషల్లో విడుదల కాబోతుంది. థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా కథ సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీ చుట్టూ తిరుగుతుందని టాక్. ఈ ఏడాది సెకండ్ హాఫ్ లో సినిమా థియేట్రికల్ రిలీజ్ అవుతుందని సమాచారం. చూడాలి మరి దాదాపు 11ఏళ్ల తర్వాత మమత తెలుగులో సందడి చేయనుంది.

# పవన్ తో మహేష్ డైరెక్టర్ సినిమా..?



టాలీవుడ్ స్టార్ హీరోలందరితో సినిమాలు తీసిన స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాలనే కోరికను నెరవేర్చుకున్నారు. పవన్ కంబ్యాక్ మూవీ 'వకీల్ సాబ్' ను నిర్మించి మంచి భారీ విజయం అందుకున్నాడు. ఈ నేపథ్యంలో తన బ్యానర్ లో పవన్ తో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ తెచ్చుకున్నారని ఈ మధ్య వార్తలు వస్తున్నాయి. మంచి కథతో డైరెక్టర్ తో కలుస్తానని చెప్పి హీరోకి అడ్వాన్స్ కూడా అందజేశారనే టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రస్తుతం సరైన దర్శకుడి కోసం వెతుకుతున్న దిల్ రాజు.. డైరెక్టర్ వంశీ పైడిపల్లి కి ఈ బాధ్యత అప్పగించారట. దిల్ రాజు బ్యానర్ లో 'మున్నా' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన వంశీ పైడిపల్లి.. ఆ తర్వాత 'బృందావనం' 'ఎవడు' 'మహర్షి' వంటి సినిమాలను అదే ప్రొడక్షన్ హౌస్ లో తెరకెక్కించాడు. అయితే నేషనల్ అవార్డ్ సాధించిన 'మహర్షి' సినిమా తర్వాత ప్రాజెక్ట్ ఎంటనేది ఇప్పటి వరకు క్లారిటీ లేదు. దిల్ రాజు బ్యానర్ లోనే ఓ సినిమా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాని డైరెక్ట్ చేసే అవకాశం వంశీ పైడిపల్లి కి ఇచ్చారని టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై దిల్ రాజు - వంశీ పైడిపల్లి ఇద్దరూ పవన్ ని కలిసొచ్చారని తెలుస్తోంది. 'వకీల్ సాబ్' ని తన కాంపౌండ్ లోని వేణు శ్రీరామ్ అప్పగించిన దిల్ రాజు.. పవన్ తో చేయబోయే రెండో సినిమాని వంశీ చేతిలో పెట్టాడో లేదో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

# ప్రగ్య లైఫ్ లో ఊహించని ఆ మలుపు



ప్రగ్య జైశ్వాల్ నిరంతర ఇన్ స్టా ట్రీట్ ఫ్యాన్స్ లో హాట్ టాపిక్. వరుస బికినీ షూట్లు.. మ్యాగజైన్ షూట్లతో విరుచుకుపడడం ప్రగ్య ప్రత్యేకత. ఇటీవల స్పోర్ట్స్ బ్రాండ్స్ కి ప్రమోషన్ చేసింది. ఇక యోగా జిమ్మింగ్ వీడియోలతోనూ ప్రగ్య తన అభిమానులకు టచ్ లో ఉంది. తాజాగా ప్రగ్య మరో స్పెషల్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. నేవీ బ్లూ డెనిమ్ జీన్స్ .. వంగ పువ్వు రంగు టీషర్ట్ ధరించి ప్రగ్య స్టైలిష్ గా ఫోజిచ్చింది. సింపుల్ గా కనిపిస్తున్నా స్టైలిష్ లుక్ తో ప్రగ్య జైశ్వాల్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటో అభిమానుల్లో వైరల్ గా మారింది. టాలీవుడ్ లో పెద్ద కెరీర్ కోసం ఎంతో ఓపిగ్గా వేచి చూసిన ఈ భామకు ఇటీవలే మంచి బ్రేక్ లభిస్తోంది. బాలీవుడ్ లో సల్మాన్ భాయ్ సరసన అవకాశం అందుకుంది. ఇటు తెలుగులోనూ పవన్ కల్యాణ్ చిత్రంలో నటిస్తోందన్న ప్రచారం ఉంది. చాలా కాలం వేచి చూసినందుకైనా ఈ సారి అకాశాల్ని సద్వినియోగం చేసుకుంటుందనే భావిద్దాం.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989